




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 254 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు బుధవారం 21 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 254 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE WED 21 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# పేర్లు రాసిపెట్టుకోండి... సినిమా చూపిస్తాం

## మరోసారి వార్నింగ్ ఇచ్చిన జగన్

- కూటమి ప్రభుత్వం, అధికారులకు జగన్ తీవ్ర హెచ్చరిక
- అన్యాయాలు చేస్తే ఎవరినీ వదిలేది లేదని వార్నింగ్
- రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస పాలన సాగుతోందని విమర్శ



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ మరోసారి కూటమి ప్రభుత్వం, కొందరు అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అన్యాయాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, సమయం వచ్చినప్పుడు కచ్చితంగా "సినిమా చూపిస్తాం" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ హెచ్చరికలు జారీ చేశారు.రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస ప్రభుత్వం నడుస్తోందని జగన్ ఆరోపించారు. "కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు. కేసులకు, జైళ్లకు బెదిరిపోకూడదు. అలా అయితేనే రాజకీయాలు చేయగలం. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు ఆ విధంగానే ఉన్నాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తున్నారని, ముఖ్యంగా స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ఇది స్పష్టంగా కనిపిస్తోందని దుయ్యబట్టారు. తిరువూరు వంటి ప్రాంతాల్లో వైసీపీకి సంఖ్యాబలం ఉన్నప్పటికీ, టీడీపీ పోటీకి దిగడం, వైసీపీ ఆధిక్యం ఉంటే ఎన్నికలను నిలిపివేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పోలీసులు కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తూ వైసీపీ వారిని అరెస్టులు చేస్తూ, టీడీపీ వారిని

వివరాలు 2లో..

## జగన్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసం ఏ గడ్డి కరవడానికైనా సిద్ధపడతారు

- తిరుపతి విద్యార్థి ఘటనను జగన్ రాజకీయం చేస్తున్నారు: లోకేశ్
- టీడీపీపై దుష్ప్రచారానికి సాక్షి పత్రికను వాడుకుంటున్నారని ఆరోపణ
- జేమ్స్‌పై దాడి నిందితులు వైసీపీ నేతల అనుచరులేనని వెల్లడి
- జగన్‌దే రక్తచరిత్ర అని విమర్శలు



**పెన్ పవర్ డెస్క్:**తిరుపతిలో ఓ దళిత విద్యార్థిపై జరిగిన దాడి ఘటనను అడ్డం పెట్టుకుని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఈ ఘటనలో నిందితులుగా ఉన్నవారు

వివరాలు 2లో..

## నేపాల్ లో భూకంపం

- నేపాల్‌లో మళ్ళీ భూ ప్రకంపనలు
- రిక్టర్ స్కేలుపై 4.7 తీవ్రత నమోదు
- వారం రోజుల్లో ఇది రెండో సారి భూ ప్రకంపనలు



**పెన్ పవర్ డెస్క్:**హిమాలయ దేశం నేపాల్‌లో మరోసారి భూమి కంపించింది. మంగళవారం సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.7గా నమోదైనట్లు జాతీయ భూకంప పర్యవేక్షణ, పరిశోధన కేంద్రం

వివరాలు 2లో..

## వాళ్ల కంటే మిన్నగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి



- సరిహద్దుల్లో సైనికుల కంటే ఎక్కువగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్న పవన్
- ఉగ్రవాదులకు దక్షిణాది రాష్ట్రాలు సున్నిత లక్ష్యాలని వ్యాఖ్య
- డీజీపీకి లేఖ రాసి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరానని వెల్లడి
- తీరంలో కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశం

వివరాలు 2లో..

## బలూచిస్థాన్‌ను పాకిస్థాన్ దోచుకుంటోంది

- అపార ఖనిజ సంపద ఉన్నా అభివృద్ధి శూన్యమన్న హిమంత
- దశాబ్దాలుగా ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురవుతోందని వెల్లడి
- మౌలిక వసతులు కూడా కరవయ్యాయని ఆవేదన
- పాలకుల నిర్లక్ష్యమే కారణమని హిమంత విశ్లేషణ



**పెన్ పవర్ డెస్క్:**పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో నెలకొన్న పరిస్థితులపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ స్పందించారు. అపారమైన సహజ వనరులు, ఖనిజ సంపద ఉన్నప్పటికీ పాకిస్థాన్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆయన అన్నారు.

వివరాలు 2లో..

## అదే జరిగితే గాజాలో 48 గంటల్లో 14 వేల శిశువుల ప్రాణాలకు ముప్పు

- గాజాలో 14,000 మంది శిశువుల ప్రాణాలకు తీవ్ర ముప్పు
- 48 గంటల్లో సాయం అందకపోతే మరణించే అవకాశం
- ఇజ్రాయెల్ దిగ్బంధనంపై మిత్రదేశాల నుంచి తీవ్ర ఒత్తిడి
- సోమవారం గాజాకు చేరినవి కేవలం 5 ట్రక్కుల సాయం
- కనీస సాయానికి ఇజ్రాయెల్ అంగీకారం
- శిశువుల ఆహారం, పోషకాహారం కోసం ఐరాస ప్రయత్నాలు ముమ్మరం



**పెన్ పవర్ డెస్క్:**యుద్ధంతో అతలాకుతలమవుతున్న గాజాలో మానవతా సంక్షోభం రోజురోజుకూ తీవ్రతరమవుతోంది. రాబోయే 48 గంటల్లోపు తక్షణమే మరిన్ని సహాయక చర్యలు చేపట్టకపోతే, దాదాపు 14,000 మంది పసికందులు మరణించే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి (ఐరాస) తీవ్ర ఆందోళన

వివరాలు 2లో..

## 'డీడీ నెక్స్ట్ లెవల్ చిత్రం'పై చట్టపరమైన చర్యలు

### టీటీడీ పాలకమండలి నిర్ణయం

- టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం
- సోషల్ మీడియాలో వివరాలు వెల్లడించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు
- శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసిన సినిమా బృందంపై చర్యలకు ఆమోదం
- తిరుమల కొండల్లో పచ్చదనం 80 శాతానికి పెంపు
- స్విమ్స్‌కు అదనపు చేయూత ఇవ్వాలని నిర్ణయం



**పెన్ పవర్ డెస్క్:**తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ధర్మకర్తల మండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఈ ఉదయం జరిగిన సమావేశంలో భక్తుల సౌకర్యాలు, ఆలయాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, వైద్య సేవలు, భద్రతాంశాలపై విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా, శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన 'డీడీ నెక్స్ట్ లెవల్' చిత్రబృందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ వివరాలను బీఆర్ నాయుడు

వివరాలు 2లో..

## గ్యాస్ రాయితీ ఇక ముందుగానే లబ్ధిదారుల ఖాతాల్లోకి

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం ఇ-క్యాబినెట్ భేటీ
- దీపం-2 పథకం పురోగతిపై మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి
- తొలి విడతలో సుమారు లక్ష మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు
- రెండో విడత కోసం ఇప్పటికే 70 లక్షల మంది దరఖాస్తు
- మూడో విడతలో గ్యాస్ రాయితీ ముందే లబ్ధిదారుల ఖాతాల్లో జమ



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో 'దీపం-2' పథకం కింద మూడో విడత లో గ్యాస్ సిలిండర్ రాయితీ సొమ్మును లబ్ధిదారుల ఖాతాల్లో ముందుగానే జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల

వివరాలు 2లో..

## మన బ్రహ్మోస్ సత్తా చాటింది

- పాక్‌పై 'ఆపరేషన్ సిందూర్'లో భారత ఆయుధాల విజయవంతం
- "మేడ్ ఇన్ ఇండియా" ఆయుధాల సామర్థ్యం రుజువు: రాయబారి వినయ్ కుమార్
- భారత్-రష్యా మధ్య మరింత బలపడుతున్న రక్షణ ఒప్పందాలు
- బ్రహ్మోస్ సహా స్వదేశీ ఆయుధాల పనితీరుపై ప్రశంసలు
- కశ్మీర్ అంశం ద్వైపాక్షికమేనని రష్యాకు స్పష్టం
- ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు చర్చలకు భారత్ మద్దతు

వివరాలు 2లో..




## గ్రేటర్ విశాఖ డిప్యూటీ మేయర్ పదవి కూటమి వశం

- డిప్యూటీ మేయర్ గా జనసేన కార్పొరేటర్ దల్లి గోవింద్ రెడ్డి
- ఏకగ్రీవంగా ఎన్నికైన గోవింద్ రెడ్డి
- ఇప్పటికే మేయర్ పదవిని చేపట్టిన టీడీపీ

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో మరో పదవి వైసీపీ చేజారింది. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) డిప్యూటీ మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకుంది. విశాఖలోని 64వ డివిజన్ కు చెందిన జనసేన కార్పొరేటర్ దల్లి గోవింద్ రెడ్డి డిప్యూటీ మేయర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వివరాలు 2లో..



## ముందుగానే వచ్చేస్తున్న నైరుతి రుతుపవనాలు... నాలుగు రోజుల్లో కేరళలోకి ఎంట్రీ



- ప్రస్తుతం అండమాన్, శ్రీలంకలో విస్తరించిన రుతుపవనాలు
- సుమారు 10 రోజుల ముందుగానే కేరళను తాకనున్న వైనం
- జులై 8 నాటికి దేశమంతా విస్తరిస్తాయన్న అధికారులు

**పెన్ పవర్ డెస్క్:**దేశ ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) చల్లని కబురు అందించింది. మరో నాలుగైదు రోజుల్లోనే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు ఈ వార్తతో ఉపశమనం లభించనుంది. భారత వాతావరణ

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# భయపడితే రాజకీయాలు చేయలేం..

## జైళ్లకు వెళ్లడానికి సిద్ధం కావాల్సిందే

భయపడితే నేడు రాజకీయాలు చేయలేమని వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఈ కాలంలో రాజకీయాలంటే అన్నింటికీ తెగించాలని అన్నారు. జైళ్లకు వెళ్లాలన్నా, కేసులు పెడతారన్నా ఎలాంటి భయం లేకుండా ముందుకు సాగితేనే రాజకీయం చేయగలమని చెప్పారు. రామచంద్రాపురం, పార్వతీపురం మున్సిపాలిటీ, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లతో, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో ఈరోజు వైయస్ జగన్ సమావేశం అయ్యారు.

**ధైర్యంగా ఉంటేనే...**

ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుందని, అందుకు అనుగుణంగా మానసికంగా సిద్ధమవ్వాలని జగన్ పిలుపు నిచ్చారు. భయపడి సరెండర్ అయితే రాజకీయ భవిష్యత్ మాత్రం ఉండదని కూడా జగన్ తెలిపారు. ధైర్యంతో పాటు తెగించి పోరాడగలిగితేనే రాజకీయంగా మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. లేకపోతే రాజకీయం అనేది చేయలేమని అన్నారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న రాజకీయాలు ప్రస్తుతం అలాగేఉన్నాయని జగన్ అన్నారు. అవసరమైతే జైళ్లకు వెళ్లాలని, బెయిల్ వస్తుందని, కేసులకు భయపడి పోతే మాత్రం రాజకీయాలు చేయలేమన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు.

**ఈసారి కార్యకర్త నెంబరు వన్...**

మళ్లీ వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమన్న జగన్ ఈసారికార్యకర్త నెంబర్ వన్ స్థానంలో ఉంటారని చెప్పారు. జగన్ 2.%వా%లో కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుదని జగన్ మరోసారి స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త కష్టాన్ని తాను చూస్తున్నానని, అధికారంలోకి రాగానే వారికి న్యాయం చేస్తానని జగన్ భరోసా ఇచ్చారు. తప్పుడు కేసులు పెట్టినా పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని చెప్పారు. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అన్యాయం చేసిన వారికి ఖచ్చితంగా సినిమా చూపించడం ఖాయమని కూడా జగన్ అన్నారు. మనకూ టైం వస్తుందన్న జగన్ అప్పటి వరకూ వెయిట్ చేయాలంటూ నేతలకు జగన్ భరోసా ఇచ్చారు.

## గ్రేటర్ విశాఖ డిప్యూటీ మేయర్ పదవి కూటమి వశం

- మొదటి పేజీ తరువాయి

గోవిందరెడ్డి నాయకత్వాన్ని ఎమ్మెల్యే గణబాబు ప్రతిపాదించగా... మరో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు బలపరిచారు. వైసీపీ ఈ ఎన్నికకు దూరంగా ఉండటంతో గోవిందరెడ్డి నామినేషన్ మాత్రమే దాఖలయింది. దీంతో, గోవిందరెడ్డి డిప్యూటీ మేయర్ గా ఏకగ్రీవంగా గెలుపొందినట్లు జాయింట్ కలెక్టర్ ప్రకటించారు.
మేయర్ పదవిని ఇప్పటికే టీడీపీ చేపట్టింది. వైసీపీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పై కూటమి కార్పొరేటర్లు ఇటీవల అవిశ్వాస తీర్మానం పెట్టారు. అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో డిప్యూటీ మేయర్ ఎన్నిక తప్పనిసరి అయింది. ఈ క్రమంలో జీవీఎంసీలో కూడా వైసీపీ అధికారాన్ని కోల్పోయినట్టయింది.

## ముందుగానే వచ్చేస్తున్న నైరుతి రుతుపవనాలు... నాలుగు రోజుల్లో కేరళలోకి ఎంట్రీ

- మొదటి పేజీ తరువాయి

విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం, నైరుతి రుతుపవనాలు ప్రస్తుతం శ్రీలంక, అండమాన్ నికోబార్ దీవుల ప్రాంతాల్లో విస్తరించి ఉన్నాయి. ఇవి చురుగ్గా కదులుతూ, రాబోయే నాలుగు లేదా ఐదు రోజుల్లో కేరళ రాష్ట్రంలో ప్రవేశించేందుకు అన్ని అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఐఎండీ అధికారులు తెలిపారు. సాధారణంగా జూన్ మొదటి వారంలో కేరళను తాకే రుతుపవనాలు, ఈ ఏడాది మే నెలాఖరులోనే పలకరించనున్నాయి. రుతుపవనాల కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నామని, ఇవి జులై 8వ తేదీ నాటికి దేశవ్యాప్తంగా విస్తరిస్తాయని అంచనా వేస్తున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఈ ఏడాది రుతుపవనాల ఆగమనం ముందుగానే ఉండటంతో, వ్యవసాయ పనులకు సిద్ధమవుతున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తొలకరి వర్షాలు సరైన సమయంలో కురిస్తే పంటలకు మేలు జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మన బ్రహ్మోస్ సత్తా చాటింది

**పెన్ పవర్ డెస్క్:**భారత్, రష్యాల మధ్య రక్షణ రంగంలో సహకారం అంతకంతకూ బలపడుతోందని, ముఖ్యంగా పాకిస్థాన్‌పై చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో 'మేడ్ ఇన్ ఇండియా' రక్షణ పరికరాల సమర్థత నిస్సందేహంగా రుజువైందని రష్యాలో భారత రాయబారి వినయ్ కుమార్ స్పష్టం చేశారు. ఓ రష్యన్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక విషయాలను వెల్లడించారు."ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత దృఢపడ్డాయి. మనం కేవలం సైనిక పరికరాలను కొనడం, అమ్మడం మాత్రమే కాదు, రక్షణ ఉత్పత్తుల సంయుక్త అభివృద్ధి మరియు ఉత్పత్తిలోనూ పాలుపంచుకుంటున్నాం. భారత్‌లో తయారైన బ్రహ్మోస్ (రష్యా-భారత్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన సూపర్‌సోనిక్ యాంటీ-షిప్ క్షిపణి) వంటి ఆయుధాలు తమ సామర్థ్యాన్ని అనేకసార్లు నిరూపించుకున్నాయి. ముఖ్యంగా మే 7 నుంచి 10వ తేదీ మధ్య జరిగిన ఆపరేషన్ సమయంలో ఇది స్పష్టమైంది. కాబట్టి, ఈ రంగంలో మన సంబంధాలు మరింత వృద్ధి చెందుతాయని నేను నమ్ముతున్నాను" అని అంబాసిడర్ వినయ్ కుమార్ 'ఇజ్వెస్తియా' పత్రికకు తెలిపారు.రష్యా నుంచి భారత్‌కు కొత్త రక్షణ పరికరాల సరఫరా గురించి చర్చలు జరుగుతున్నాయా అన్న ప్రశ్నకు, సైనిక మరియు సైనిక-సాంకేతిక సహకారానికి సంబంధించిన అన్ని అంశాలపై ఇరు దేశాలు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని, ఇది ద్వైపాక్షిక సంబంధాలలో కీలకమైన భాగంగా కొనసాగుతోందని కుమార్ నొక్కిచెప్పారు.పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ), భారత డీజీఎంఓకు ఫోన్ చేసిన తర్వాతే ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ద్వైపాక్షిక ప్రాతిపదికన కుదిరిందన్న న్యూఢిల్లీ వైఖరిని ఆయన మరోసారి పునరుద్ఘాటించారు. "పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అనంతరం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌లతో సహా పలువురు నేతలు భారత ప్రతినిధులతో మాట్లాడారు. అయితే, కశ్మీర్ అంశం ఇరు దేశాలకు సంబంధించిన విషయమని, మూడో పక్షం మధ్యవర్తిత్వానికి ఆస్కారం లేదనే విధానాన్ని భారత్ స్థిరంగా అనుసరిస్తోంది. ఈ వైఖరి ఇప్పటికీ కొనసాగుతోంది" అని కుమార్ ప్రముఖ రష్యన్ వార్తాపత్రికకు వివరించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో మతపరమైన గుర్తింపును నిర్ధారించుకున్న తర్వాత 26 మంది పర్యాటకులపై అతి సమీపం నుంచి కాల్పులు జరిపిన ఉగ్రదాడికి భారత్ ప్రతిస్పందించినప్పుడే పాకిస్థాన్‌తో ప్రస్తుత ఉద్రిక్తతలు తలెత్తాయని రాయబారి గుర్తుచేశారు. ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కారం కోసం ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునివ్వడం, అందుకు సహాయం చేయడానికి సుముఖత వ్యక్తం చేయడంపై అడిగిన ప్రశ్నకు, కుమార్ స్పందిస్తూ.. వివాదానికి ముగింపు పలికేందుకు సంబంధిత పక్షాల మధ్య చర్చలకు భారత్ మద్దతిస్తుందని అన్నారు. "చర్చలను, శాంతియుత పరిష్కారాన్ని ప్రోత్సహించడానికి మేమేమైనా చేయగలిగితే, అందుకు మేం సిద్ధంగా ఉంటాం" అని ఆయన జోడించారు.

# పేర్లు రాసిపెట్టుకోండి... సినిమా చూపిస్తాం

- మొదటి పేజీ తరువాయి

వదిలేస్తున్నారని విమర్శించారు."మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి, కొడతానంటే కొట్టమనండి. కానీ, మాకూ సమయం వస్తుంది. అప్పుడు అన్యాయాలు చేసిన ప్రతి ఒక్కరికీ సినిమా చూపిస్తాం. రిటైర్ అయిన వారిని కూడా లాక్కొచ్చి తీరుతాం. దేశం విడిచి పారిపోయినా రప్పిస్తాం" అని జగన్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. చంద్రబాబు నాటిన విత్తనాలే ప్రస్తుత పరిస్థితులకు కారణమని, మహిళలని కూడా చూడకుండా నెలల తరబడి జైళ్లలో పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఒక కేసులో బెయిల్ వస్తే, వెంటనే మరో కేసు నమోదు చేస్తున్నారని, వల్లభనేని వంశీ విషయంలోనూ ఇలాగే వ్యవహరించారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడైన నందిగం సురేష్‌ను కూడా అన్యాయంగా నెలన్నరకు పైగా జైల్లో ఉంచి, బయటకు వచ్చిన తర్వాత మళ్లీ కేసు పెట్టి జైలుకు పంపారని మండిపడ్డారు. రేపు కచ్చితంగా వైసీపీ కార్యకర్తే నంబర్ వన్ అవుతాడని, కార్యకర్తలకు అండగా నిలబడతామని ఆయన భరోసా ఇచ్చారు. అన్యాయాలకు పాల్పడిన వారికి తగిన శాస్తి తప్పదని పునరుద్ఘాటించారు.

# జగన్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసం ఏ గడ్డి కరవడానికైనా సిద్ధపడతారు

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ నేతల అనుచరులేనని, అయినప్పటికీ టీడీపీపై బురద చల్లేందుకు జగన్, ఆయన కరపత్రిక సాక్షి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు.ఈ నెల 15వ తేదీ రాత్రి తిరుపతిలో జేమ్స్ అనే దళిత విద్యార్థిని కిడ్నాప్ చేసి, దాడి చేసిన ఘటనపై మంత్రి లోకేశ్ స్పందించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఏ-1 యశ్వంత్, ఏ-2 కిరణ్, ఏ-3 జగ్గ, ఏ-4 లలిత్, ఏ-5 సాయి గౌడ్, ఏ-6 వంశీ, ఏ-7 రూపేష్‌లతో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారని తెలిపారు. వీరిలో జగదీష్ అలియాస్ జగ్గ, లలిత్ అలియాస్ లలిత్ గోపాల్, నాని, సాయి గౌడ్‌లు మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులని ఆరోపించారు. అలాగే, ఉండు రూపేష్ రెడ్డి అలియాస్ రూపి, సాయి కిరణ్ కుమార్ రెడ్డిలు భూమన అభినయ్ రెడ్డి వద్ద పనిచేసేవారని, వంశీ అలియాస్ చోటా బ్లేడ్ ఎంపీ గురుమూర్తి అనుచరుడని లోకేశ్ పేర్కొన్నారు."వాస్తవాలు ఇలా ఉంటే, టీడీపీ వారే జేమ్స్‌ను కిడ్నాప్ చేసి దాడి చేశారంటూ సాక్షిలో తప్పుడు కథనాలు రాయించారు. రాజకీయ లబ్ధి కోసం ఏ గడ్డి కరవడానికైనా సిద్ధపడే జగన్ రెడ్డి, విద్యార్థుల మధ్య జరిగిన వ్యక్తిగత గొడవను మా పార్టీపై రుద్ది పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. దళిత సోదరులను రెచ్చగొట్టేలా తమ కరపత్రిక సాక్షిలో తప్పుడు రాతలతో విషం చిమ్ముతున్నారు" అని లోకేశ్ తీవ్రంగా విమర్శించారు. తిరుపతి ఘటనలో ఇప్పటికే కొందరిని అరెస్టు చేశారని, మిగిలిన వారి కోసం పోలీసులు గాలిస్తున్నారని, నిందితులు ఎవరైనా, ఎంతటివారైనా కూటమి ప్రభుత్వం ఉపేక్షించబోదని ఆయన స్పష్టం చేశారు."రాజకీయంగా జగన్ రెడ్డి గారి హిస్టరీ యావత్తు ఆసాంతం రక్తచరిత్రే. బాబాయిని బాత్రూమ్‌లో గొడ్డలివేటుతో లేపేసి, బాబుగారి చేతిలో కత్తి పెట్టి, నాడు అవినీతి విషపుత్రిక సాక్షిలో అడ్డగోలు రాతలు రాయించారు. అసలు నిజమేంటో సొంత చెల్లెళ్లతో సహా రాష్ట్ర ప్రజలంతా ఆలస్యంగా తెలుసుకున్నారు" అని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉండగా డాక్టర్ సుధాకర్ మొదలు డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకు దళిత సోదరులను ఊచకోత కోసిన జగన్, ప్రతిపక్షంలోనూ అవే పోకడలు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. తిరుపతి ఘటనలో వాస్తవాలను, జగన్ రెడ్డి కుట్రలను గుర్తించి యావత్ దళిత సమాజం అప్రమత్తంగా ఉండాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# బలూచిస్థాన్‌ను పాకిస్థాన్ దోచుకుంటోంది

- మొదటి పేజీ తరువాయి

దశాబ్దాలుగా బలూచిస్థాన్ ఆర్థికంగా, రాజకీయంగా దోపిడీకి గురవుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు సీఎం హిమంత తన 'ఎక్స్' ఖాతా ద్వారా పలు కీలక విషయాలను వెల్లడించారు."బలూచిస్థాన్ ప్రావిన్స్ అపారమైన ఖనిజ సంపదకు నిలయం. అయినా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. దశాబ్దాలుగా ఆ ప్రాంతంలో ఆర్థిక, రాజకీయ దోపిడీ రాజ్యమేలుతోంది" అని హిమంత తన పోస్టులో పేర్కొన్నారు. పాకిస్థాన్ మొత్తం ఖనిజ సంపదలో 80 శాతానికి పైగా బలూచిస్థాన్‌లోనే ఉన్నప్పటికీ, అక్కడి ప్రభుత్వం ఆ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు.
"ఆ ప్రాంతంలో భారీగా రాగి, బంగారు నిక్షేపాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఇంకా వెలికితీయని సుమారు 5.9 బిలియన్ టన్నుల ఖనిజాలు, 41.5 మిలియన్ ఔన్సుల బంగారం, 35 మిలియన్ టన్నుల రాగి నిల్వలు బలూచిస్థాన్‌లో ఉన్నాయి" అని హిమంత వివరించారు.బలూచిస్థాన్‌లోని సుయ్ ప్రాంతంలో 1952లోనే గ్యాస్ నిక్షేపాలను కనుగొన్నారని, 2020 నాటికి పాకిస్థాన్ దేశానికి అవసరమైన సహజ వాయువులో దాదాపు 56 శాతం ఇక్కడి నుంచే సరఫరా అవుతోందని హిమంత బిశ్వ శర్మ గుర్తు చేశారు. గ్వాదర్ ఓడరేవు, 770 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం ఉన్నా, ఆ ప్రాంత ప్రజలకు కనీసం స్వచ్ఛమైన తాగునీరు, విద్యుత్, మౌలిక సదుపాయాలు కూడా అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ రంగ ఉద్యోగాల్లో కూడా బలూచిస్థాన్ ప్రావిన్స్ వాటా చాలా తక్కువగా ఉందని ముఖ్యమంత్రి హిమంత అన్నారు. అపారమైన వనరులున్న ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ, అక్కడి ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారని ఆయన తెలిపారు. "బలూచిస్థాన్‌లో వనరులకు కొరత లేదు. కానీ పాలకుల నిర్లక్ష్యం, రాజకీయ దోపిడీ విపరీతంగా ఉంది" అని హిమంత ఆరోపించారు.

# అదే జరిగితే గాజాలో 48 గంటల్లో 14 వేల శిశువుల ప్రాణాలకు ముప్పు

- మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్ అధికారులు 11 వారాల సంపూర్ణ దిగ్బంధనం తర్వాత, అమెరికా, కెనడా, ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి మిత్రదేశాల నుంచి వచ్చిన ఒత్తిడి మేరకు పాలస్తీనా భూభాగంలోకి పరిమితంగానే సహాయ సామగ్రిని అనుమతిస్తున్నారు.
ఐరాస మానవతా వ్యవహారాల చీఫ్ టామ్ ఫ్లెచర్ మాట్లాడుతూ, సోమవారం నాడు కేవలం ఐదు ట్రక్కుల మానవతా సహాయం మాత్రమే గాజాలోకి ప్రవేశించిందని, ఇందులో శిశువులకు అవసరమైన ఆహార పదార్థాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఇన్ని వారాల ఇజ్రాయెల్ దిగ్బంధనం తర్వాత ఇది "సముద్రంలో కాకి రెట్ట వంటిది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కొద్దిపాటి సహాయం కూడా ఇంకా అవసరమైన వారికి చేరలేదని ఆయన పేర్కొన్నారు."మనం వారిని చేరుకోలేకపోతే రాబోయే 48 గంటల్లో 14,000 మంది పసికందులు ప్రాణాలు కోల్పోతారు... పోషకాహార లోపంతో బాధపడుతున్న తల్లులకు, తమ పిల్లలకు పాలు పట్టలేని నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి శిశువుల ఆహారాన్ని చేరవేయడానికి మేం అన్ని రకాల సవాళ్లను ఎదుర్కొంటున్నాం" అని ఫ్లెచర్ బీబీసీ రేడియో 4కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.గాజాలో ఇజ్రాయెల్ దాడులను బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా దేశాధినేతలు సోమవారం తీవ్రంగా ఖండించారు. మానవతా సహాయంపై ఆంక్షలు ఎత్తివేయకపోతే సంయుక్త చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, కెనడా ప్రధాని మార్క్ కార్నీలు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో, ఇజ్రాయెల్ సహాయాన్ని అడ్డుకోవడం, నెతన్యాహు ప్రభుత్వంలోని మంత్రులు పాలస్తీనియన్లను సామూహికంగా నిర్వాసితులను చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడటాన్ని తీవ్రంగా తప్పుపట్టారు.ఇజ్రాయెల్ మిత్రదేశాల ఈ చర్యను "గట్టి మాటలు" అని అభివర్ణించిన ఫ్లెచర్, అంతర్జాతీయ సమాజం తన వైఖరిని కఠినతరం చేయడం స్వాగతించదగిన విషయమన్నారు. ఈరోజు మరో 100 ట్రక్కుల నిండా శిశువుల ఆహారం, పోషకాహార పదార్థాలను గాజాకు చేరవేయాలని ఐరాస ఆశిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. "రాబోయే 48 గంటల్లో ఈ 14,000 మంది శిశువులలో వీలైనంత ఎక్కువ మందిని కాపాడాలని మేం కోరుకుంటున్నాం" అని ఆయన అన్నారు.

# గ్యాస్ రాయితీ ఇక ముందుగానే లబ్ధిదారుల ఖాతాల్లోకి

- మొదటి పేజీ తరువాయి

శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం నాడు సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశం అనంతరం ఆయన సచివాలయం నాలుగో బ్లాక్‌లోని ప్రచార విభాగంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, "దీపం-2 పథకం మూడో దశ అమలులో భాగంగా, లబ్ధిదారులు గ్యాస్ బుక్ చేసుకోకముందే వారి ఖాతాల్లో రాయితీ సొమ్ము జమ అయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నాం" అని స్పష్టం చేశారు. ఈ విధానం ద్వారా లబ్ధిదారులకు మరింత సౌలభ్యంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.
పథకం అమలు తీరును వివరిస్తూ, "దీపం-2 పథకం మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 99,700 మంది ఉచిత గ్యాస్ సిలిండర్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. ప్రస్తుతం అమలవుతున్న రెండో
విడతలో భాగంగా, ఇప్పటికే దాదాపు 70 లక్షల మంది ఉచిత గ్యాస్ సిలిండర్ల కోసం బుక్ చేసుకోవడం జరిగింది" అని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన హామీ ఇచ్చారు. ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలిసింది.

# నేపాల్ లో భూకంపం

- మొదటి పేజీ తరువాయి

(NEMRC) వెల్లడించింది. వారం రోజుల వ్యవధిలో నేపాల్‌లో భూకంపం రావడం ఇది రెండోసారి కావడంతో స్థానికులలో కొంత ఆందోళన నెలకొంది.భూకంప కేంద్రం రాజధాని ఖాట్మండుకు వాయువ్యంగా సుమారు 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాస్కీ జిల్లాలోని సినువా ప్రాంతంలో కేంద్రీకృతమైనట్లు అధికారులు గుర్తించారు. ఈ భూకంపం కారణంగా కాస్కీతో పాటు సమీపంలోని తనహు, పర్వత్, బాగ్లుంగ్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో కూడా ప్రజలు స్వల్ప ప్రకంపనలు గుర్తించినట్లు సమాచారం.అయితే, ఈ తాజా భూకంపం వల్ల ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి నష్టం గానీ, ప్రాణ నష్టం గానీ జరిగినట్లు తమ దృష్టికి రాలేదని అధికారులు స్పష్టం చేశారు. నష్టంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని వారు పేర్కొన్నారు.నేపాల్‌లో భూకంపాలు తరచుగా సంభవిస్తుంటాయి. సరిగ్గా వారం క్రితం, మే 14న తూర్పు నేపాల్‌లోని సోలుకుంభు జిల్లాలో 4.6 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆ ఘటనలో ఎటువంటి నష్టం వాటిల్లలేదని అధికారులు తెలిపారు. అంతకుముందు, ఈ ఏడాది ఫిబ్రవరి 28న టిబెట్ సరిహద్దుకు సమీపంలోని సింధుపాల్‌చోక్ జిల్లాలో 6.1 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం వచ్చిన విషయం తెలిసిందే. తరచుగా వస్తున్న భూ ప్రకంపనలతో నేపాల్ ప్రజలు అప్రమత్తంగా ఉంటున్నారు.

# వాళ్ల కంటే మిన్నగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

**పెన్ పవర్ డెస్క్:**దేశ సరిహద్దుల్లో సైనికులు ఎంతటి అప్రమత్తతతో విధులు నిర్వర్తిస్తారో, రాష్ట్రంలో అంతర్గత భద్రత విషయంలో పోలీసులు కూడా అంతే జాగరూకతతో వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఉగ్రవాదులకు సున్నితమైన లక్ష్యంగా మారాయని, ఈ నేపథ్యంలో రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని, పరిపాలన సిబ్బందిని అప్రమత్తం చేస్తూ తాను లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. గన్నవరం విమానాశ్రయంలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.గతంలో కోయంబత్తూరు, హైదరాబాద్‌లలో జరిగిన ఉగ్రవాద దాడులను ప్రస్తావిస్తూ, ఆ సంఘటనలు తలచుకుంటే ఇప్పటికీ గుండె తరుక్కుపోతుందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో ఉగ్రవాదుల జాడలు కనిపించిన నేపథ్యంలో రాష్ట్ర పోలీసు యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని డీజీపీ గారిని లేఖ ద్వారా కోరాను. పాలనా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని ఉగ్రవాద జాడలున్న వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించాను" అని పవన్ వివరించారు.ముఖ్యంగా వలస వచ్చే వారి విషయంలో సరైన నిఘా ఉంచడం ద్వారా సంభవించబోయే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, తీర ప్రాంతంలో కూడా నిరంతర పర్యవేక్షణ, నిఘాను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి నొక్కిచెప్పారు. "గతంలో కాకినాడలో బయట వ్యక్తులు బోట్లలో వచ్చినట్లు కొన్ని వార్తలు వచ్చాయి. తీరంలో కొత్త వ్యక్తుల కదలికలు, వారి కార్యకలాపాలను నిశితంగా గమనించాలి. పోలీసులు అజాగ్రత్తగా ఉండకుండా అంతర్గత భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి" అని ఆయన హితవు పలికారు.ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో రాష్ట్రంలో కొన్ని ఉగ్రవాద జాడలు కనిపించినట్లు తెలిసిందని, ఈ పరిణామాల దృష్ట్యా నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. అంతర్గత భద్రత విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని పోలీసులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# 'డీడీ నెక్స్ట్ లెవల్ చిత్రం'పై చట్టపరమైన చర్యలు

- మొదటి పేజీ తరువాయి

సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

**పచ్చదనం పెంపునకు పెద్దపీట**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరుమల కొండల్లో పచ్చదనాన్ని మరింతగా పెంచాలని టీటీడీ నిర్ణయించింది. ప్రస్తుతం 68.14 శాతంగా ఉన్న పచ్చదనాన్ని అటవీశాఖ సహకారంతో 80 శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ప్రభుత్వ ఆమోదం లభించిన తర్వాత దశలవారీగా నిధులు విడుదల చేయనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1.74 కోట్లు, 2026-27లో రూ.1.13 కోట్లు, 2027-28లో రూ.1.13 కోట్లను అటవీశాఖకు అందజేయాలని నిర్ణయించింది.

**ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్**

తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి వేంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనం కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, కపిలతీర్థం కపిలేశ్వరస్వామి ఆలయం, నాగాలాపురం వేదనారాయణస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయాల సమగ్రాభివృద్ధికి బృహత్ ప్రణాళిక (మాస్టర్ ప్లాన్) రూపొందించాలని బోర్డు తీర్మానించింది. ఇందుకోసం ఆర్కిటెక్ట్‌ల నుంచి సాంకేతిక, ఆర్థిక ప్రతిపాదనలు స్వీకరించనుంది.

**విశ్రాంతి భవనాల పేర్ల మార్పు, క్యాంటీన్ల లైసెన్స్ ఫీజు**

తిరుమలలోని విశ్రాంతి భవనాల పేర్ల మార్పు విషయంలో స్పందించని ఇద్దరు దాతలకు చెందిన గృహాల పేర్లను టీటీడీయే మార్చాలని నిర్ణయం తీసుకుంది. ఇండియన్ ఆర్మీకి చెందిన సైనిక్ నివాస్ పేరు విషయంలో వారితో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. అలాగే, తిరుమలలోని బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్ల లైసెన్సు ఫీజును నిర్ణయించే అంశానికి ఆమోదం తెలిపారు. భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పేరున్న సంస్థలకు ఈ క్యాంటీన్లను అప్పగించాలని నిర్ణయించారు.

**స్విమ్స్‌కు అదనపు చేయూత**

రాయలసీమ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఆర్థిక సహాయాన్ని పెంచుతూ టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఏటా అందిస్తున్న రూ.60 కోట్లకు అదనంగా మరో రూ.71 కోట్లు ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. స్విమ్స్‌లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టాలని, 85 శాతం నిర్మాణాలు పూర్తయిన ఆంకాలజీ, పద్మావతి చిన్న పిల్లల ఆసుపత్రి భవనాల మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. శ్రీవారి వైద్య సేవలను కూడా విస్తృతం చేయాలని తీర్మానించారు.

**ఇతర కీలక నిర్ణయాలు**

ఆకాశగంగ, పాపవినాశనం ప్రాంతాలను సందర్శించే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అక్కడ ఆధ్యాత్మిక, పర్యావరణ, మౌలిక సదుపాయాలను మరింతగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.

టీటీడీలో పనిచేస్తున్న అన్యమతస్థులను బదిలీ చేయడానికి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని, అవసరమైతే స్వచ్ఛంద పదవీ విరమణకు చర్యలు తీసుకోవాలని ఆమోదించారు.

తిరుమల ఆలయ భద్రత దృష్ట్యా యాంటీ డ్రోన్ టెక్నాలజీని వినియోగించాలని నిర్ణయించి, తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఒంటిమిట్టలో భక్తులకు అన్నదానం సేవలను మరింతగా పెంచాలని తీర్మానించారు.

తుళ్లూరు మండలం అనంతవరంలోని టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని రూ.10 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.

పెన్ పవర్
ప్రకాశం

## తెలుగువారి తెగువకు ఆంధ్ర కేసరి

# నిలువెత్తు నిదర్శనం

### - జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్



క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 20

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు తెలుగువారి తెగువకు, నిబద్ధత, ధైర్యం, సమైక్యతకు నిలువెత్తు నిదర్శనమని, అలాంటి మహనీయుని జీవితాన్ని, ధైర్యసాహసాలు, పోరాట పటిమను నేటి, భావితరాలు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి గా పేరుగాంచిన స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ, పోలీస్ అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రకాశం పంతులు 1872 ఆగష్టు 23 న ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం, వినోదరాయుని పాలెం గ్రామంలో సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారన్నారు. చిన్నతనంలో కష్టపడి విద్యాభ్యాసం చేసి లండన్ లో బారిష్టర్ పాసై ప్రముఖ న్యాయవాదిగా సేవలందించారని, గొప్ప దేశభక్తుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, మేధావి, ధీరుడు, కార్యదక్షుడని కీర్తించారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో బ్రిటిష్ పోలీసుల తుపాకీ తూటాలకు ఎదురుగా గుండె చూపిన ఆయన సాహసం ఎన్నటికీ మరువలేనిదని, ప్రత్యేకంగా రాష్ట్ర సాధనలో నిర్ణయక పాత్ర పోషించాడని, 1953 అక్టోబర్ 1న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా ప్రజాసేవకుడయ్యారని, ప్రజల కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు ఎప్పటికీ ఆదర్శప్రాయమన్నారు. తెలుగు జాతికి చేసిన సేవలను గుర్తుగా 1972 డిసెంబర్ 5న ఒంగోలు జిల్లా పేరును ప్రకాశం జిల్లాగా మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సిసిఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఆర్ఐ రమణ రెడ్డి, ఏఆర్ ఎస్సైలు ప్రసాద్, పాపి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీసులు న్యాయం చేయలేదని

# సెల్ టవర్ ఎక్కిహల్ చల్

### సెల్ టవర్ ఎక్కి యువకుని ఆత్మహత్యయత్నం, బెదిరింపు





ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ మే 20

పోలీసులు తనకు న్యాయం చేయలేదంటూ ఓ యువకుడు సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేసి, ఆత్మ హత్య చేసుకుంటానని హల్ చల్ చేసిన సంఘటన మంగళవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ఆవరణంలో జరిగింది. సుబ్బారావు, బాలు, సురేష్ అనే ముగ్గురు వ్యక్తులు స్నేహితులు ఈ ముగ్గురు ఒక షాపులో పనిచేస్తూ వుండే వారని. ఆ పరిచయం మీద ఒకరోజు బాలు ఖర్చుల నిమిత్తం సురేష్ అను యువకుడు 800 రూపాయలు డబ్బులు ఇచ్చాడు. అయితే బాలు 200 రూపాయలు ఇచ్చి మిగతా డబ్బులు ఇవ్వక పోవడంతో గత నెల 27న వీరి మధ్య ఘర్షణ జరిగింది.దీనితో ఈ ఘర్షణలో బాలు,సుబ్బారావులు సురేష్ ని కొట్టారని, ఘర్షణ లో సురేష్ చేయి విరిగిందని,తనకు న్యాయం చేయాలంటూ సురేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు అందుకున్న పోలీసులు సుబ్బారావుని బైండోవర్ చేశారని బాలుని అదుపులోకి తీసుకోలేదని సురేష్ ఎన్నిసార్లు పోలీసుల దగ్గరికి వెళ్లి అడిగినా పట్టించుకోవడంలేదని తీవ్ర మనస్థాపం చెంది మంగళవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ పక్కన బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఎక్కి సురేష్ పోలీసులపై అసహనం వ్యక్తం చేసి, న్యాయం జరగక పోతే ఆత్మ హత్య చేసుకుంటానని బెదిరింపులకు దిగి నానా హంగామా చేయడంతో పట్టణ ప్రజలు గుంపులుగా స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పోలీసులు టవరెక్కిన సురేష్ ను చాక చక్యంగా క్రిందికి దించి కేసును పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

# తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే పార్టీకి అధినేత

### పార్టీ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే అశోకరెడ్డి

### కార్యకర్తల కృషి ఫలితమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ విజయం

### తెలుగుదేశం ను గుండెల్లో పెట్టుకున్న ప్రజలకు జవాబు దారిగా ఉందాం

### పార్టీ కోసం కష్ట పడ్డవారిని గుండెల్లో పెట్టుకుంటాం

### వైకాపా ప్రభుత్వ హయాంలో వ్యవస్థలు గాడి తప్పాయి

### అరాచక పాలనకు ప్రజలు బుద్ధి చెప్పారు

### నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి చేదాం

### మే 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేదాం

### గిద్దలూరు మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు పెన్ పవర్ మే 20

కార్యకర్తే టీడీపీకి అధినేత అని, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ తెలుగుదేశం అని, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం ఉదయం పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించి, తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అశోకరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల చెమట నుండి ఉద్భవించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలకు సీఎం చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ అండగా ఉన్నారని, గతంలో పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద భీమా ద్వారా రూ. 2 లక్షలు అందిస్తే, ప్రస్తుతం రూ. 5 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. ఇటీవల నియోజకవర్గలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్యకర్తల కుటుంబాలకు కూడా ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు పరిహారం అందించడం జరిగిందన్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు రాజ్యాధికారం ఇచ్చిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు.

రాష్ట్రం విడిపోయిన తర్వాత రాష్ట్రానికి పెద్ద దిక్కు గా సీఎం చంద్రబాబు 2014లో నిలబడ్డారని రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రస్తుత మాజీ సీఎం జగన్ మోసపూరితమైన హామీలు ఇచ్చి 2019లో అధికారంలోకి వచ్చారని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టానుసారంగా దోచుకుని దాచుకొని అడ్డగోలుగా వ్యవహరించారాని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి దివాలా తీసేలా చేశారన్నారు. అయితే ప్రజలు ఆ అరాచక పాలనకు చరమ గీతం పాడి తిరిగి అధికారం తెలుగుదేశం కూటమికి ప్రజలు అప్పగించారని, మన అదృష్టం కొద్ది చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారని పేర్కొంటూ, రాష్ట్రాన్ని చంద్రబాబు ఎన్ని ఒడుదుడుకులున్నా తన సుదీర్ఘ అనుభవంతో రాష్టాని అబివృద్ధి పదం లో నడుపుతున్నారని,పేర్కొన్నారు అన్ని వర్గాల వారిని ఆదుకుంటూ ఇచ్చిన హామీలన్నిటిని నిలబెట్టుకుంటూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు . నియోజకవర్గం లో ఎన్నో అబివృద్ధి కార్యక్రమాలు చేశామని, చేస్తున్నామన్నారు. ఏడాది లోపే కోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి తెచ్చి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు . పార్టీకోసం పనిచేసే వారిని గుండెల్లో పెట్టుకుంటామని తెలిపారు కూటమి ప్రభుత్వానికి భారీ మెజార్టీ తోవిజయం చేకూర్చిన ప్రజకు మనం అండగాఉండాలని, ప్రతి కార్యకర్త నిరంతరం ప్రజాలకు అందుబాటులో ఉండి సమస్యలు తెలుసుకొని పరిస్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని పేర్కొన్నారు. ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో జరిగే మహానాడు కార్యక్రమాన్ని కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమానికి కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యులు, మార్కెట్ యార్డ్, నగర పంచాయతీ, సొసైటీ బ్యాంకు చైర్మన్లు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ప్రధాన కార్యదర్శులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వచ్చి పాల్గోన్నారు. మినీ మాహానాడు నిర్వహిచిన కల్యాణ మండపం కార్యకర్తలతో కిక్కిరిసింది సభ ఆసాంతం కార్యకర్తల ఉత్సహం ఉరకలేసింది . అశోకరెడ్డి నాయత్వం వర్ధిల్లాలి , జై తెలుగుదేశం నినాదాలు మిన్ను ముట్టాయి.









# ప్రభుత్వ ఉద్యోగుల నూతన కార్యవర్గం



**పొదిలి, పెన్ పవర్, మే 20**

పొదిలి తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. స్థానిక సన్ షైన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు పొదిలి తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులుగా ప్రభుత్వ వైద్యులు ఎస్వీ బాలయ్య ను ఎన్నుకున్నారు అదేవిధంగా అధ్యక్షులుగా నారాయణరెడ్డి, కార్యదర్శిగా సుధా మారుతి, కోశాధికారిగా వై బాల వెంకటరెడ్డి ఎన్నికయ్యారు అలాగే బిసి లు గా డి వంశీకృష్ణ, యు నరసారెడ్డి, బి శ్రీను, సంయుక్త కార్యదర్శులుగా ఏ దివాకర్, టీవీ నాగరాజకుమారి, కే సారా, జి పుణ్య వతి ఎన్నికయ్యారు ఎన్నికల అధికారులుగా ఎన్ వి సుబ్బారెడ్డి, ఆర్ వెంకటేశ్వర రెడ్డి, బీ మస్తాన్ లు వ్యవహరించారు.

# వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త పెండ్యాల ను అభినందించిన బైరెడ్డి, దారపనేని



**పామూరు, పెన్ పవర్,మే20**

నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందినవశ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో భక్తి శ్రద్ధలతో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని భక్తులు ఇలవేల్పుగా భావించి మొక్కులు తీర్చుకుంటుంటారు. అటువంటి వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులందరికీ నిత్యం దర్శనం చేసుకునేందుకు ఎన్నో వ్యయ ప్రయాసాలతో దేవస్థానాన్ని నిర్మించిన ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ రావు ను దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి లు అభినందించారు. వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో దేవస్థానంలో శుభకార్యాలు జరుపుకునేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారని పెండ్యాల సూర్యనారాయణరావును కొనియాడారు. దేవస్థానం ప్రధాన అర్చకులు బైరెడ్డి, దారపనేని లకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# పామూరులో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

**పామూరు, పెన్ పవర్, మే20**

నందమూరి నటసింహం, , కొన్ని కోట్ల మంది గుండె చప్పుడు యంగ్ టైగర్ మాన్ అఫ్ మెస్సెస్ జూనియర్ నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు పట్టణ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ముందుగా కెబి సినిమా థీయేటర్ ఆవరణలో ఎన్టీఆర్ అభిమానుల భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద అనాధలకు భోజనం మరియు మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన నటనతో,నడవడికతో తెలుగు ప్రేక్షకుల మన్ననలను పొందుతూ తాతకు తగ్గ మనవడు దూసుకుపోతున్న జూనియర్ ఎన్టీఆర్ భవిష్యత్తులో మీరు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చిరకాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ జూ ఎన్టీఆర్ ఫ్యాన్స్ మెంటా ఆనంద్, పెరమన విజయ్ కుమార్ చారి, నాగేంద్ర, సుకేష్, లక్ష్మణ, సద్దాం, వినయ్, భార్గవ్ ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావం తెలుపుతూ ఎమ్మెల్యే ముత్తుముల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**ర్యాలీలో స్వయంగా బైక్ నడిపిన ఎమ్మెల్యే అశోకరెడ్డి**

**ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ శక్తి ఏమిటో ప్రపంచానికి చాటింది**

**భారత త్రివిధదళ సైన్యానికి నా సెల్యూట్ -స్వచ్ఛందనంగా పాల్గొన ప్రజలు**

**జై సిందూర్ , జై భారత్ నినాదాలతో మార్మోగిన గిద్దలూరు పురవీధుల్లో**







**గిద్దలూరు పెన్ పవర్ మే 20**

గిద్దలూరు పట్టణంలో "ఆపరేషన్ సిందూర్" విజయవంతం కావడం పై సంఘీభావం తెలుపుతూ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా గాంధీ బొమ్మ సెంటర్ లో గాంధీ మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ ర్యాలీ కొనసాగించారు. ర్యాలీలో మాజీ ఆర్మీ ఉద్యోగులతో పాటు ఎన్డీఏ కూటమి కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ... పహల్ గామా లో 26 అమాయక టూరిస్టులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని మన దేశంతో పాటు కాశ్మీర్ అభివృద్ధి చెందుతుందని ఓర్వలేక పాకిస్తాన్ ప్రభుత్వం, ఉగ్రవాదులతో చేతులు కలిపి దాడులు చేయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి దాడులకు భారతదేశం భయపడదని ఆపరేషన్ సింధూర్ పేరిట కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను ఎరివేసి పాకిస్తాన్ కు గుణపాఠం చెప్పిందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావటానికి కృషి చేసిన త్రివిధ దళాలకు నా సెల్యూట్ అని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అన్నారు. జై సింధూర్ జై భారత్ అని నినాదాలతో గిద్దలూరు పట్టణం మారుమోగింది. కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా భారీగా పాల్గొన్నారు.

# డీఈవో కార్యాలయ ముట్టడి వాయిదా

**యుటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మద్దాళి రాము**

**- ఉద్యమ కార్యాచరణ వాయిదా**

**- ఉపాధ్యాయుల సమస్యలపై యుటీఎఫ్ నిరంతర పోరాటం**



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, మే 200**

ఉపాధ్యాయుల సమస్యలపై యుటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో ఈనెల 21న తలపెట్టిన డిఇఓ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని వాయిదా వస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మద్దాళి రాము అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఎస్ జి టి లకు మాన్యువల్ పద్దతిలో బదిలీలు నిర్వహిస్తారనీ, ఉన్నతపాఠశాలల్లో 49 దాటిన తరువాత 2 వసెక్షన్ ఏర్పాటు చేస్తారనీ, ఫౌండేషన్ పాఠశాలల్లో 20 రోల్ దాటిన తరువాత 2వ పోస్టు ఇస్తారనీ, ఉన్నతపాఠశాలల్లో నిర్వహించే ప్రాథమిక పాఠశాలలు విడిగా నిర్వహిస్తారు, వర్క్ లోడ్ ఎక్కువయ్యే సందర్భంలో వర్క్ లోడ్ ఉన్న సబ్జెక్టులకు అవసరంమేరకు అకడమిక్ ఇన్ స్ట్రక్టర్/సర్ప్లస్ ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తారు, స్టడీ లీవ్ లో ఉన్న ఉపాధ్యాయులు ఆగస్టు 2025 లోపు చేరే వారి స్థానాలను బదిలీలలో ఖాళీగా చూపరనీ, ప్రస్తుత బదిలీలలో బ్లాకింగ్ ఉండదు, మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో 1382 పి.ఎస్.హెచ్.ఎం పదోన్నతులు కల్పిస్తారు.(ఇవి ఇంకా పెరగనున్నాయి), 2సార్లు రీ అపోర్షన్మెంట్ కి గురయ్యే ఉపాధ్యాయులకు 7 పాయింట్లు ఇస్తారుని, ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్య పరిష్కారానికి జూన్ నెలలో కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. బదిలీల అనంతరం ఎంఈఓ, ప్రధానోపాధ్యాయుల పరస్పర బదిలీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 120 దాటినపుడు పి.ఎస్.హెచ్.ఎం అదనంగా (1ఓ5) కేటాయిస్తారని తెలిపారు.

**పెండింగ్ అంశాలు:-** సమాంతర మాధ్యమం విషయం విద్యాశాఖ మంత్రి గారితో చర్చించిన తరువాత నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

# కార్మిక సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ధర్నా




**పొదిలి, పెన్ పవర్, మే 20**

కార్మిక సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నాడు పొదిలిలో సిఐటియు ధర్నా జరిపింది ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా కార్మికులు పట్టణంలోని చిన్న బస్టాండ్ సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు సిఐటియు నాయకులు రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పలు కార్మికుల సమస్యల్ని ప్రస్తావించారు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని, వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని రమేష్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఎస్ వెంకటేశ్వర్లు, టి ఏసు, డి సుబ్బయ్య, జి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దయ్యేంతవరకు పోరాటాలు కొనసాగించాలి




**పామూరు, పెన్ పవర్,మే20.**

రైతు కార్మిక శ్రామికుల సమస్యలు పరిష్కరించాలని దేశవ్యాప్త నిరసన లో భాగంగా మండల కేంద్రమైన పామూరు లో ఏఐటీయూసీ, సిఐటియు లు వేర్వేరుగా మంగళవారం నిరసనలు తెలిపి అధికారులకు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు సయ్యద్ మౌలాలి, సిఐటియు నాయకులు కొమ్మల పాటి మాల్యాద్రి లు మాట్లాడుతూ సమాన పనికి సమాన వెతన%ళి% 26 వేలు ఇవ్వాలని కార్మికులకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు అమలు చేయాలని ఈఎస్ఐ, బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ విదానాల ద్వారా కార్మికుల పోరాడి సాదించుకున్న హక్కులు, చట్టాలను రద్దు చేసారన్నారు. పనిలేని సందర్భంలో కూలీలకు పనికల్పించే లక్ష్యంతో ఏర్పడిన ఉపాధిహమీ పదకాన్ని కేంద్రప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. కోట్లాది రూపాయలు కూలీలకు బకాయిలు పేరుకు పోయాన్నారు. ఉపాది నిధులను కాంట్రాక్టర్లకు అనుకూలంగా దారిమళ్లిస్తున్నారని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వరంగ సంస్థలద్వార కొనుగోలు చేయించాలన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించి 600 రూపాయలు కూలీ ఇవ్వాలన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేయాలన్నారు , భవననిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు ద్వార పథకాలు అమలు చేయాలన్నారు. తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పాలపర్తి మస్తాన్రావు, వజ్రాల సుబ్బారావు, రైతు సంఘం నాయకులు రఘునాథరెడ్డి, రాగిపాటి సూరిబాబు, సురేష్ , సిఐటియు నాయకులు కే శంకర్,వైవీ నారాయణ సిహెచ్ వెంకటేశ్వర్లు , వీఆర్ఏ సంఘం అధ్యక్ష కార్యదర్శులు నారాయణమ్మ, రసుల్ బీ, మస్తాన్ పి శ్రీను, హిమాంహుస్సేన్, కొండమ్మ భీభి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి హిందీ పరీక్షకు ఒకే ఒక్కడు

**కొమరోలు లోని పరీక్ష కేంద్రంలో మంగళవారం నిర్వహించిన హిందీ పేపర్ పరీక్ష.**

**ముగ్గురు విద్యార్థులు హాజరు కావలసి ఉండగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు.**

**సోమవారం నిర్వహించిన తెలుగు పరీక్షకు 17 మంది విద్యార్థులు హాజరు.**



**కొమరోలు పెన్ పవర్ మే 20**

కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్ లో ఏర్పాటుచేసిన 10వ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల కేంద్రానికి మంగళవారం ఒకే ఒక విద్యార్థి హాజరై పరీక్ష రాశాడు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా మంగళవారం హిందీ పేపర్ పరీక్ష నిర్వహించారు. హిందీ పరీక్షకు ముగ్గురు విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, వారిలో ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. దీనితో ఒకే ఒక విద్యార్థి హిందీ పరీక్షకు హాజరై పరీక్ష వ్రాశాడు. ఆ విద్యార్థి కొరకు ఒక గదిని ఏర్పాటుచేసి ఒక ఇన్విజిలేటర్ను నియమించారు. పరీక్షా కేంద్ర చీఫ్ సూపరిండెంట్, గుర్రం నిర్మల కుమారి ,డిపార్ట్మెంట్ ఆఫీసర్ పులిగోటి సుబ్బరాయుడు, మండల విద్యాశాఖ అధికారి 2 వెంకటరత్నం పర్యవేక్షించారు. కాగా సోమవారం నిర్వహించిన తెలుగు పరీక్షకు 21 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, వారిలో నలుగురు గైర్హాజరయ్యారు. మిగిలిన 17 మంది విద్యార్థులు హాజరై తెలుగు పరీక్ష వ్రాశారు. ఇక గణితం పరీక్షకు అత్యధికంగా 170 మంది విద్యార్థులు, సైన్స్ పరీక్షలు 80 మంది విద్యార్థులు హాజరుకానున్నారని పరీక్ష కేంద్ర నిర్వాహకులు తెలిపారు.

# వేసవి శిబిరం... విజ్ఞాన వికాసం

## గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన తరగతులు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 20**

చంద్రశేఖరపురం పట్టణంలోని గ్రంథాలయ శాఖ గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కరరావు ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులకు వేసవి సెలవుల్లో చదువు ఆటపాటల ప్రాధాన్యంపై వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించారు ఈ కేంద్రంలో విద్యార్థుల కోసం విజ్ఞాన వికాసం కోసం అనేక రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచారు. ఈ సందర్భముగా విద్యార్థిని విద్యార్థులచే కథలు చదివించుట, సృజనాత్మ కతను వెలికి తీయటానికి పేపర్ పై బొమ్మలు గీయడం, వివిధ రకాల ప్రయోగాలు చేయించుట, యోగ నేర్పించడం, పాటల పోటీలు, వివిధ రకాల ఆటల పోటీలను పాఠశాల ఉపాధ్యాయులు (ఫ్యాకల్టీలు) నాగిశెట్టి వెంకట్రామయ్య, భారతి నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఎండలకు తిరగకుండా ప్రతిరోజు గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాలను ప్రభుత్వము ఏర్పాటు చేయడం వలన విద్యార్థుల మేధస్సుకు చక్కగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి సంవత్సరము వేసవి సెలవులలో విద్యార్థిని విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించి ఉన్నతముగా తీర్చిదిద్దేందుకు వేసవి శిబిరాలను నిర్వహించడం పిల్లల అదృష్టం అని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు కూడా ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. శిక్షణ తరగతుల్లో 24 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కరరావు తెలిపారు. ఈ సందర్భంగా 2 సభ్యత్వాలను చేర్పించడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కరరావు,(ఫ్యాకల్టీలు) ఉపాధ్యాయులు యన్ వెంకట్రామయ్య, భారతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వి ఆర్ ఓ ల స్థాయి తగ్గించడం అన్యాయం



**పొదిలి, పెన్ పవర్, మే 20**

రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఓల స్థాయిని తగ్గిస్తూ జీవో నెంబర్ నాలుగు విడుదల చేయడం అన్యాయమని వీఆర్వోల సంఘం నాయకులు బాల వెంకటరెడ్డి అన్నారు మంగళవారం నాడు పొదిలిలో వి ఆర్ ఓ లు జీవో నెంబర్ నాలుగు వ్యతిరేకిస్తూ మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి ని కలసి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వీఆర్వోల సంఘం నాయకులు వెంకటరెడ్డి మాట్లాడుతూ సచివాలయాల రేషనాలైజేషన్ ప్రక్రియలో భాగంగా ఇచ్చిన జీవో నెంబర్ 4 వల్ల వి ఆర్ ఓ ల కేడర్ కు, ప్రమోషన్లకు ఆటంకం ఏర్పడుతుందని చెప్పారు అలాగే మిగులు సిబ్బంది గా వీఆర్వోలను నియమించడం కూడా అనేక సమస్యలకు కారణమవుతుందన్నారు ఇందువల్ల విఆర్వోలు పని ఒత్తిడికి గురి అయ్యే ప్రమాదం ఉందని వెంకటరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు తమ సంఘం ఈ సమస్యల గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు అయినప్పటికీ ప్రభుత్వం వీఆర్వోలకు ఇబ్బందులు కలిగించే జీవో నెంబర్ నాలుగును జారీ చేయడం మంచిది కాదన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం విఆర్ఓల సమస్యలను పట్టించుకోని, జీవో నెంబర్ నాలుగును వెంటనే ఉపసంహరించుకోవాలని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.

## 23న సిఎస్పురంలో గంగమ్మ తల్లి తిరునాళ్ళ మహోత్సవం

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 20**

చంద్రశేఖరపురం పట్టణంలో వెలసిన గంగమ్మ తల్లి తిరునాళ్ళను ఈనెల 23 నుండి 25వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వహకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు అమ్మవారి పుట్టబంగారంకు పోవుట, సాయంత్రం 4 గంటలకు అమ్మవారి పుట్ట బంగారం తీసుకురావడం, సాయంత్రం 5 గంటలకు అంగరంగ వైభవంగా అమ్మవారి గ్రామోత్సవము, రాత్రి కి సాంస్కృతిక కార్యక్రమాలు, 24వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు ముద్దుపోలు కార్యక్రమం, మధ్యాహ్నం 12 గంటలకు గంగా వేశములోగావు కార్యక్రమం, సాయంత్రం 4 గంటలకు రాయబారం,25 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు అమ్మవారి పొంగళ్ళు, మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదానం, సాయంత్రం 4 గంటలకు బండ్లు, పొంగళ్ళు జరుగునని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలందరూ పాల్గొని పూజా కార్యక్రమంను వీక్షించి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసినదిగా ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## ప్రకాశం పంతులు విగ్రహానికి ఘన నివాళులు



**కందుకూరు పెన్ పవర్, మే 20**

ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా కందుకూరు లో పలువురు పుర ప్రముఖులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. స్థానిక కోవూరురోడ్డు ప్రకాశం సర్కిల్ లో ఆంధ్ర కేసరి సేవా సమితి సభ్యులచే ప్రతిష్ఠించబడిన నిలువెత్తు విగ్రహానికి సేవాసమితి బాధ్యులు పూల మాలలువేశి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు ఆంధ్ర జాతికి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమానికి నందనవనం రామ సుబ్బారావు, డాక్టర్ తన్నీరు మల్లిఖార్జునరావు, నారాయణం రాధాకృష్ణమాచార్యులు,పెట్లూరి సుబ్బారావు, చెక్కా వెంకట కేశవరావు, కే.ఎస్.వెంకటేశ్వర్లు, రావులకొల్లు వెంకటేశ్వర్లు(ఆర్.వి.), రావులకొల్లు బ్రహ్మానందం, ఏ.వి. సురేష్, గాదిరాజు నాగరాజు, బి.జె.పి.వరప్రసాదరావు, శ్రీనివాసదీక్షితులు, జీ.వి.శేషగిరిరావు, వాకాణి శేషాచార్యులు,కాకర్ల రాజగోపాల్, గణపతిరాజు వాసుదేవరావు, సామాను బ్రహ్మయ్య, తదితరులు హాజరయ్యారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**సిఐటియు నాయకులు డి తామస్**




**గిద్దలూరు పెన్ పవర్ మే 20**

గిద్దలూరు మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలోకార్మికులు మంగళ వారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు డి తామస్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చే విధంగా 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకురావడంతో కార్మికులను బానిసలుగా మారుస్తుందన్నారు. కనీస వేతనం అమలు చేయాలని వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జులై 9 న జరిగే జాతీయ కార్మిక సంఘాల సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం మురళి కే బాలయ్య ఏసురత్నం చంటి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పడమర కట్టకిందపల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడిగా గట్ల కొండారెడ్డి

**పామూరు, పెన్ పవర్, మే20**

తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మంగళవారం మండలంలోని పడమర కట్టకిందపల్లి గ్రామంలో కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అదేశాలమేరకు కనిగిరి మార్కెట్ కమిటీ ఛైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు సమక్షంలో గ్రామ టిడిపి అధ్యక్షుడిగా గట్ల కొండారెడ్డి, ఉపాధ్యక్షుడు తిరుమలశెట్టి చందు, ప్రధాన కార్యదర్శి మద్దిబోయిన కొండయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు వాడే వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతల అప్పగించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్క ఉగ్ర నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా టీడీపీ నాయకులు అడుసుమల్లి ప్రభాకర్ రావు , క్లస్టర్ ఇంఛార్జ్ గుంటుపల్లి శ్రీను, యస్. కె రసూల్(కావేరి) భస్వి రమణయ్య, దేవదానం, వెంకటరెడ్డి, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలి

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 20**

ఉపాధి హామీ పథకంలో కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పదకానికి కేటాయించాలని కోరుతూ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం మరియు ఉపాధి కూలీలు ఉప్పలపాడు, నల్లమడుగుల, అరివేముల సచివాలయాలలో పంచాయతీ కార్యదర్శులకు, మరియు సిఎస్పురం తహసిల్దార్ కు మంగళవారం అర్జీలు అందజేశారు. ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గించిందని అలాగే సమ్మర్ అలవెన్సులు గాని మంచి నీళ్లు, మజ్జిగ తదితర సౌకర్యాలు ప్రభుత్వం ఆపేసిందని, వేతనాలు కూడా సరిగా రావడం లేదని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఉపాధి హామీ పథకానికి సంవత్సరానికి రెండు లక్షల కోట్లు నిధులు కేటాయించాలని, సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని, రోజువారి వేతనం 600 రూపాయలు నిర్ణయించాలని, అలాగే సమ్మర్ అలవెన్స్ లు గతంలో లాగా కొనసాగించాలని, పని ప్రదేశాలలో ఏదైనా ప్రమాదం జరిగి మరణించిన వారికి 5 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని, మంచినీళ్లకు, వేసవిలో మజ్జిగ కు పనిముట్లు నిర్వహణకు



తదితర విషయాలన్నిటిపై గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వంలో కూడా ఇవ్వాలని, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆ అర్జీలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం కార్యకర్తలు ఊస వెంకటేశ్వర్లు, తిరుపతి రాజు, తులసీరావు, అజీద్ భాష , ఏసుదాసు, నారయ్య, రామయ్య, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లింగ వివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటు పాడాలి -మహిళా పోలీసు గిరిజ



**కందుకూరు పెన్ పవర్, మే 20**

పందలపాడు గ్రామ సచివాలయం పరిధిలోని ఒకటవ అంగన్వాడి కేంద్రం లో కిషోరి వికాసం లో భాగంగా సూపర్వైజర్ ప్రభావతి ఆదేశాల ప్రకారం లింగ వివక్షత అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళాపోలీసు గిరిజ మాట్లడుతూ లింగ వివక్ష అనేది ప్రపంచవ్యాప్తంగా వ్యక్తులను ప్రభావితం చేసే ఒక విస్తృతమైన సమస్య అని ఇది వారి లింగం ఆధారంగా ప్రజల పట్ల అన్యాయంగా ప్రవర్తించడాన్ని సూచిస్తుంది అని అన్నారు.దీని ఫలితంగా అవకాశాలు, వనరులు హక్కులకు అసమాన ప్రాప్యత లభిస్తుంది అని అన్నారు. మహిళలు, బాలికలు తరచుగా అసమానంగా ప్రభావితమవుతారు, విద్య, ఉపాధి ఆరోగ్య సంరక్షణలో అడ్డంకులను ఎదుర్కొంటారు. వారు అసమాన వేతనం, పరిమిత ఉద్యోగ అవకాశాలు హింసను అనుభవించవచ్చు. లింగ స్టీరియోటైప్‌లు సామాజిక నిబంధనలు ఈ అసమానతలను శాశ్వతం చేస్తాయి అని అన్నారు. లింగ వివక్షను పరిష్కరించడానికి, విద్య అవగాహన చాలా కీలకం. సమాన హక్కులను ప్రోత్సహించే శాసన సంస్కరణలు విధానాలు కూడా సహాయపడతాయి. విద్య, ఆర్థిక అవకాశాలు మద్దతు సేవల ద్వారా మహిళలు బాలికలను సాధికారపరచడం చాలా అవసరం అని అన్నారు.అంతిమంగా, లింగ సమానత్వాన్ని సాధించడానికి వివక్షత వైఖరిని సవాలు చేయడానికి గౌరవం కలుపుకునే సంస్కృతిని ప్రోత్సహించడానికి సమిష్టి కృషి అవసరం. కలిసి పనిచేయడం ద్వారా, ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందడానికి అవకాశం ఉన్న మరింత సమాన సమాజాన్ని మనం సృష్టించవచ్చు అని అన్నారు.చివరగా అందరూ కలిసి కట్టుగా ఉండి ఈ లింగ వివక్ష ను సమూలంగా అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు, బాలికలు ధైర్యంగా ఉండాలని వారి పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు, బాలికలు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలోవేసవి శిబిరం. తల్లిదండ్రుల ప్రోత్సాహం

### చదరంగం పోటీలు, విజ్ఞానం, వినోదం, గ్రంథ పఠనం


**గిద్దలూరు పెన్ పవర్ మే 20**

గిద్దలూరులోని గ్రంథాలయం లో గ్రంథ పాలకురాలు ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు వేసవి సెలవుల్లో చదువు ఆటపాటల ప్రాధాన్యంపై వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నారు ఈ కేంద్రంలో విద్యార్థుల కోసం విజ్ఞాన వికాసం కోసం అనేక రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచారు. ఈ సందర్భముగా విద్యార్థిని విద్యార్థులచే కథలు చదివించుట, సృజనాత్మకతను వెలికి తీయటానికి చిత్రలేఖనం వివిధ రకాల ప్రయోగాలు చేయించుట, యోగ , పాటల పోటీలు, వివిధ రకాల ఆటల పోటీలను ఫ్యాకల్టీలు రామిరెడ్డి , శివ ప్రసాద్, నిత్యశ్రీ లు నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు మేధావి వర్గం వారు ఈ శిబిరాన్ని సందర్శించి వారు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఎండలకు తిరగకుండా నిత్యం గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాలను ప్రభుత్వము ఏర్పాటు చేయడంతో విద్యార్థుల మేధస్సుకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు. ప్రతి సంవత్సరము వేసవి సెలవులలో విద్యార్థిని విద్యార్థుల కు విజ్ఞానాన్ని పెంపొందించి ఉన్నతముగా తీర్చిదిద్దేందుకు వేసవి శిబిరాలను నిర్వహించడం పిల్లల అదృష్టం అని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు కూడా ఎంతో ఉపయోగపడతాయన్నారు . శిక్షణ తరగతుల్లో పెద్దఎత్తున విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటున్నారని ఇది తల్లిదండులు ప్రోత్సహమేనన్నారు గ్రంథాపాలకు రాలు ప్రసన్న కుమారి సేవలు ప్రశంసనీయం అన్నారు. గ్రంథాలయంలో సభ్యులు గాచేరాలని ప్రసన్నకుమారి కోరారు. తల్లిదండ్రులు పిల్లల కు గ్రంథ పఠనం అలవర్చాలని ఆమె కోరారు.



# వ్యాధి నిరోధక టీకాలను విధిగా వేయించాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు**




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 20**

మీజిల్స్, రుబెల్లా వ్యాధినిరోధిక టీకాల ప్రత్యక కార్యక్రమం మే 2025 నుండి జులై 2025 వరకు నిర్వహించనున్నట్లు ప్రజలకు అవగాహన కల్పించాలి వ్యాధి నిరోధక టీకాలను విధిగా వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. వ్యాస్కిన్ వలన 5 సంవత్సరముల లోపు పిల్లలకు నివారించవచ్చును. నిమోనియా అతిసార వ్యాధి మెదడుకు సంబంధిత వ్యాధులు మూగా చెముడు, గుండె సంబంధిత వ్యాధులను నివారించవచ్చును అని తెలిపారు. వ్యాధి నిరోధిక టీకాలను మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ మొదటి డోసు 9 - 12 నెలల మధ్య రెండవ డోసు 16 -24 నెలల మధ్య వేయాలని, ఈ సమయంలో మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ తీసుకొనని వారు ఈ టీకాల ప్రత్యక కార్యక్రమం ద్వారా టీకాలు వేసుకోని 5 సంవత్సరాల లోపు పిల్లలకు అందరికీ విధిగా మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వేయాలన్నారు. ముఖ్యంగా ఏజన్సీ, కొండ ప్రాంతాల్లో, ఇటుకబట్టీల వద్ద, వలస కార్మికులు, భవన నిర్మాణ పనుల్లో నిమగ్నమైన వారు నివసించు ప్రాంతాల్లో 9 నెలల - 5 సంవత్సరముల పిల్లలను గుర్తించి మొదటి రౌండ్ 26.05.2025 నుండి 31.05.2025 వరకు రెండవ రౌండ్ 23.06.2025 నుండి 28.06.2025 వరకు మూడోవ రౌండ్ 21.07.2025 నుండి 26.07.2025 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. వ్యాధినిరోధక వేసిన టీకాల వివరములను టీకాలు వేసిన 24 గంటలలోగా వాటి వివరాలను యూవీన్ పోర్టల నందు నమోదు చేయాలని తెలిపారు. దీని ద్వారా డిజిటల్ వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ ను తయారు చేసి లబ్దిదారులకు ఇవ్వాలని తెలిపారు. కావున పట్టణ, ప్రాథమిక వైద్య అధికారులు అందరూ ఆచరణ ప్రణాళికను తయారు చేసి వెంటనే జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారికి అందజేయాలని సూచించారు. పట్టణ, ప్రాథమిక వైద్య అధికారులు అందరూ వారి పరిధిలోని 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ అన్ని వ్యాధినిరోధిక టీకాలను అందించి 100 శాతం ప్రగతిని సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు.

# పొగాకు బోర్డు చైర్మన్‌తో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

**మార్క్ ఫెడ్ ద్వారా నల్లబర్లీ కొనుగోలు చేయండి**

**పొగాకు వాణిజ్యం వివరాలపై సుదీర్ఘ చర్చ**

**నల్లబర్లీ పై ప్రభుత్వానికి అందించిన ఎమ్మెల్యే ఏలూరి**

**రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలవాలి**

**ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



**రిపోర్టర్ ఇంకొల్లు, పెన్ పవర్ మే 20**

టొబాకో బోర్డ్ చైర్మన్ సిహెచ్ యశ్వంత్ తో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. నల్లబర్లీ పొగాకును కంపెనీలు కొనుగోలు చేయకపోవడంపై ఎమ్మెల్యే ఏలూరి ఇటీవల కాలంలో ప్రభుత్వానికి రైతాంగ సమస్యలను తీసుకెళ్లారు. ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు,వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తో భేటీ నిర్వహించి పొగాకు కంపెనీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అయినా పొగాకు కంపెనీలు పంట కొనుగోలు చేయకపోవడంతో ఎమ్మెల్యే ఏలూరి పట్టు వదలని విక్రమార్కుడిలా పొగాకు కంపెనీలపై ప్రభుత్వంతో వివిధ మార్గాల ద్వారా ఒత్తిడి తీసుకొస్తున్నారు. పొగాకు సమస్యపై ఎమ్మెల్యే ఏలూరి రూపొందించిన ఒక ప్రత్యేక నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ఇదే అంశంపై మంత్రుల క్యాబినెట్ సమావేశంలో పంటలు కొనుగోలుకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే ఏలూరి పొగాకు బోర్డు చైర్మన్ తో భేటీ నిర్వహించారు. పంట ఉత్పత్తులకు సంబంధించి కీలక నివేదికను అందజేయడంతో పాటు, ప్రాసెసింగ్ యూనిట్లు, వాటి కెపాసిటీ, గతంలో మార్కెట్ ఎక్స్పోర్ట్, ఆయా కంపెనీలు, వాణిజ్యానికి సంబంధించిన ఏదో విషయాలపై నిశితంగా చర్చించారు. పొగాకు బోర్డు ఎన్నో ఏళ్లుగా ఉన్న డేటాను ఎమ్మెల్యే ఏలూరి తీసుకున్నారు. దీనితోపాటు ఎమ్మెల్యే ఏలూరి వద్ద ఉన్న నివేదికను ప్రభుత్వానికి అందజేశారు.

**మార్క్ ఫైడ్ ద్వారా కొనుగోలు చేయాలి... ఎమ్మెల్యే ఏలూరి**

మార్క్ ఫైడ్ ద్వారా నల్లబర్లీ కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. క్యాబినెట్ కమిటీ సమావేశంలో పొగాకు కొనుగోలు కు సంబంధించి కంపెనీలకు కొంత సమయం ఇచ్చి చూద్దామని, తర్వాత ఏం చేయాలో నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నట్లు తెలిపారు. రైతులకు న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. పోగాకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# ఆంధ్రకేసరి జీవితం ఆదర్శనీయం

## - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 20**

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ఆంధ్రకేసరి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు 68వ వర్గంతిని పురస్కరించుకుని మంగళవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఆవరణ లోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు, బి.ఎన్. విజయకుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, టంగుటూరి ప్రకాశం పంతులు మునిమనుమడు టంగుటూరి సంతోష్ కుమార్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు మునిమనుమడు టంగుటూరి సంతోష్ ను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విలేకరులతో మాట్లాడుతూ, దేశస్వాతంత్ర్య పోరాటంలోనూ, దేశాభివృద్ధిలో టంగుటూరి ప్రకాశం పంతులు పాత్ర ఎంతో కీలకమన్నారు. ఆయన ఆశయసాధనకు కృషి చేద్దామన్నారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ, ధైర్యసాహసాలకు ప్రతీక టంగుటూరి ప్రకాశం పంతులు అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. రాజకీయాలలో వారు నెలకొల్పిన విలువలు మనకు ఆదర్శమన్నారు. సంతనూతలపాడు శాసన సభ్యులు విజయకుమార్ మాట్లాడుతూ, న్యాయవాద వృత్తిలో ఎంతో ఉన్నత స్దానంలో ఉన్నప్పటికీ త్యాగం చేసి దేశ స్వాతంత్ర్యంలో పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి టంగుటూరి ప్రకాశం పంతులు అన్నారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం మనకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కే. వెంకటేశ్వర రావు, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, ప్రకాశం భవనంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను వీధుల పాలు చేసే

# 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి

## కందుకూరు నిరసన ర్యాలీలో సిఐటియు డిమాండ్




**కందుకూరు పెన్ పవర్, మే 20:**

కేంద్ర ప్రభుత్వం విధించిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ, మంగళవారం నాడు, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అంకమ్మ దేవాలయం దగ్గర నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరిగింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసి,4 లేబర్ కోడ్లను విధించి, కార్మికులను వీధులు పాలు చేసిందని, వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1886 లో కార్మికుల ప్రాణత్యాగంతో సాధించుకున్న 8 గంటల పనికి ఈరోజు విఘాతం కలుగుతుందని, కార్పొరేట్ యజమానులు, సాఫ్ట్వేర్ యజమానులు 8 గంటలు కాదు, రోజుకు 14 గంటలు పని చేయాలంటే, మోడీ ప్రభుత్వం వాళ్లకి మోకరిల్లి, కార్మికులను నట్టేటముంచుతుందని ఎద్దేవచేసారు. పెరిగిన ధరలకు అనుగుణంగా, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు విరమించుకోకపోతే, జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా, కోట్లాదిమందితో సమ్మె చేసి నిరసన వ్యక్తం చేస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు, ఎస్ ఎ గౌ స్, జీవివి కుమార్, గుడ్లూరు మండల కార్యదర్శి, కొట్టే వెంకయ్య,, ఉలవపాడు మండల కార్యదర్శి ఎస్ డి గౌస్ బాషా, గుడ్లూరు మండల కార్యదర్శి గుత్తి మల్లికార్జున, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు, సుంకర విజయలక్ష్మి, అంగన్వాడి ఉలవపాడు ప్రాజెక్టు లీడర్, ఇందిరావతి,కందుకూరు లీడర్, ప్రభావతి, సీఐ టి యు నాయకులు, ఎస్ పవన్ కుమార్, ఎన్ తిరుపాల్, గుడ్లూరు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, చేవూరు సైమాన్, బెల్లంకొండ నారాయణ, రైతు సంఘం నాయకులు, దామా కృష్ణయ్య, డిఎం రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 20**

జిల్లా నుంచి వెళుతున్న ప్రధాన రహదారులు, రైల్వే మార్గాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ఏర్పాటు చేసుకొని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియ చెప్పారు. ఆయా అంశాలపై మంగళవారం జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణతో కలసి సంబంధిత అధికారులతో ఆమె సమీక్షించారు. 565, 544(డి), 167(బి), 765, 544 (జి) జాతీయ రహదారులు, నడికుడి-శ్రీ కాళహస్తి రైల్వే మార్గాల నిర్మాణ ప్రాజెక్టులపై చర్చించారు. ఆయా నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ కోసం నిధుల చెల్లింపు పెండింగ్ క్లెయిమ్స్, యాజమాన్య హక్కుల వివాదాలపై కలెక్టర్ ఆరా తీశారు. వీటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను ఇందుకోసం రూపొందించుకోవాలని చెప్పారు. వీటి పురోగతిపై ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు పర్యవేకిస్తున్నట్లు ఆమె తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తానని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్ట్ ముంపు గ్రామాల ప్రజలకు పరిహారం, పునరావాస కేంద్రాల ఏర్పాటు, నిధుల చెల్లింపుల పైనా కలెక్టర్ ఆరా తీశారు. కొత్తపట్నం మండలంలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుకు భూసేకరణ పైన సమావేశంలో చర్చించారు. పాదర్తి, గుండాయపాలెం, పిన్ని వారిపాలెం తదితర గ్రామాలలో భూముల లభ్యతను ప్రభుత్వము దృష్టికి తీసుకువెళ్ళి అవసరాన్ని బట్టి వాటిని సేకరించే విషయంలో ఒక స్పష్టత తీసుకోవాలని ఈ సందర్భముగా నిర్ణయించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి. చిన ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, కనిగిరి ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, పలువురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు పాల్గొన్నారు.

# కిషోరీ వికాసం ద్వారానే కౌమర బాలికల సాధికారిక

## ఎం.వి.ఎస్. పార్వతి ఐసిడిఎస్ సూపర్వైజర్




**పామూరు, పెన్ పవర్, మే20**

మోట్రావులపాడు అంగనవాడి కేంద్రంలో కిషోరీ వికాసం కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల పట్ల లింగ వివక్ష మరియు అసమానతలు అంశంపై ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్. పార్వతి ఆధ్వర్యంలో కిషోర్ బాలికలకు, మహిళలకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్. పార్వతి మాట్లాడుతూ లింగ వివక్ష వల్ల ఆడపిల్లలకు సమాన అవకాశాలు, హక్కులు మరియు వనరులకు ప్రాప్యత కష్టమవుతుండటం వల్ల విద్య, ఆరోగ్యం, ఆర్థిక ,ఉద్యోగ మరియు సామాజిక రంగాలలో అసమానతల వల్ల బాల్యవివాహాలు, టీనేజ్ గర్భధారణ, హింసకు గురి చేస్తున్నాయని ఆమె తెలిపారు లింగ వివక్ష రకాలను,లింగ వివక్షకు కారణం విద్య లేకపోవడం, పేదరికం, పితృ స్వామ్య వ్యవస్థ, ఆచారాలు, మూఢనమ్మకాలు మొదలైనవి కారణమని ఆమె అన్నారు. అనంతరం బాల్యవివాహాలను, లింగ వివక్షతను నిర్మూలించాలని కోరుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫెసిలిటేటర్ గా ఎం.ఎస్.కె. షేక్. అబీద , ఏఎన్ఎం పి. అన్నమ్మ, ఆశా వర్కర్ ఎస్ .ప్రమీల అంగన్వాడీ కార్యకర్తలు కె. సుబ్బలక్ష్మి, రత్తమ్మ ,గ్రామంలోని కిషోర్ బాలికలు, మహిళలు పాల్గొన్నారు.



## యోగ ప్రాముఖ్యతను తెలియజేసేలా

# యోగాంధ్ర కార్యక్రమం

## జిల్లా ఇంచార్జ్ కలెక్టర్.!



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,మచిలీపట్నం: మే,20:**

యోగ ప్రాముఖ్యతను తెలియజేసేలా యోగాంధ్ర కార్యక్రమమును నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ గీతాంజలిశర్మ కోరారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవమును పురస్కరించుకొని ఆ రోజున విశాఖపట్నం సముద్రం ఒడ్డున రాష్ట్రస్థాయి కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారని, ఆ కార్యక్రమానికి భారత ప్రధానమంత్రి ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా నెలరోజుల పాటు మే 21వ తేదీ నుంచి జూన్ 21 వరకు యోగ ప్రాముఖ్యతను తెలియజేసేలా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమాన్ని నగరంలో నిర్వహిస్తున్నామని, రేపు ఉదయం నగరంలో ర్యాలీ, అనంతరం బ్యాట్మెంటన్ కోర్టు ఇండోర్ స్టేడియంలో కార్యక్రమం ప్రారంభిస్తామని, ముగింపు కార్యక్రమం మంగినపూడి బీచ్ లేదా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సంబంధించి జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసి ప్రతిరోజూ యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ ప్రకారం కార్యక్రమం సజావుగా నిర్వహించేలా సమన్వయం చేసుకుంటూ సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా, మండల, గ్రామస్థాయి యోగాంధ్ర కార్యక్రమాలలో యోగాభ్యాసాలు వేయించేందుకు నైపుణ్యం కలిగిన శిక్షకులను 26 మండలాలకు గుర్తించాలన్నారు. జూన్ మాసంలో పాఠశాలలు, కళాశాలల పునప్రారంభం తర్వాత అక్కడ కూడా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలను భాగస్వామ్యం చేయాలని ఈ సందర్భంగా సూచించారు. డిఆర్ఓ కె చంద్రశేఖర రావు మాట్లాడుతూ ఉదయం 6:30 గంటలకు నగరంలోని సాయిబాబా గుడి నుంచి ర్యాలీగా బయలుదేరి జిల్లాకోర్టు సమీపంలోని బ్యాడ్మింటన్ కోర్టు ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ర్యాలీకి సంబంధించిన జెండాలు, బ్యానర్లు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కె.ఆర్.ఆర్.సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మి, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జెడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు తదితర శాఖాధికారులు పాల్గొన్నారు.



# పెన్ పవర్

## గుంటూరు । బాపట్ల । పల్నాడు

## పొగాకు బోర్డు చైర్మన్‌తో

# ఎమ్మెల్యే ఏలూరి భేటీ

**మార్క్ ఫైడ్ ద్వారా నల్లబర్లీ కొనుగోలు చేయండి**

**పొగాకు వాణిజ్యం వివరాలపై సుదీర్ఘ చర్చ**

**నల్లబర్లీ పై ప్రభుత్వానికి నివేదిక అందించిన ఎమ్మెల్యే ఏలూరి**

**రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలవాలి**

**ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



**రిపోర్టర్ ఇంకొల్లు, పెన్ పవర్ మే 20**

టొబాకో బోర్డ్ చైర్మన్ సిహెచ్ యశ్వంత్ తో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. నల్లబర్లీ పొగాకును కంపెనీలు కొనుగోలు చేయకపోవడంపై ఎమ్మెల్యే ఏలూరి ఇటీవల కాలంలో ప్రభుత్వానికి రైతాంగ సమస్యలను తీసుకెళ్లారు. ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు,వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తో భేటీ నిర్వహించి పొగాకు కంపెనీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అయినా పొగాకు కంపెనీలు పంట కొనుగోలు చేయకపోవడంతో ఎమ్మెల్యే ఏలూరి పట్టు వదలని విక్రమార్కుడిలా పొగాకు కంపెనీలపై ప్రభుత్వంతో వివిధ మార్గాల ద్వారా ఒత్తిడి తీసుకొస్తున్నారు. పొగాకు సమస్యపై ఎమ్మెల్యే ఏలూరి రూపొందించిన ఒక ప్రత్యేక నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ఇదే అంశంపై మంత్రుల క్యాబినెట్ సమావేశంలో పంటలు కొనుగోలుకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే ఏలూరి పొగాకు బోర్డు చైర్మన్ తో భేటీ నిర్వహించారు. పంట ఉత్పత్తులకు సంబంధించి కీలక నివేదికను అందజేయడంతో పాటు, ప్రాసెసింగ్ యూనిట్లు, వాటి కెపాసిటీ, గతంలో మార్కెట్ ఎక్స్పోర్ట్, ఆయా కంపెనీలు, వాణిజ్యానికి సంబంధించిన ఏదో విషయాలపై నిశితంగా చర్చించారు. పొగాకు బోర్డు ఎన్నో ఏళ్లుగా ఉన్న డేటాను ఎమ్మెల్యే ఏలూరి తీసుకున్నారు. దీనితోపాటు ఎమ్మెల్యే ఏలూరి వద్ద ఉన్న నివేదికను ప్రభుత్వానికి అందజేశారు.

**మార్క్ ఫైడ్ ద్వారా కొనుగోలు చేయాలి... ఎమ్మెల్యే ఏలూరి**

మార్క్ ఫైడ్ ద్వారా నల్లబర్లీ కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. క్యాబినెట్ కమిటీ సమావేశంలో పొగాకు కొనుగోలు కు సంబంధించి కంపెనీలకు కొంత సమయం ఇచ్చి చూద్దామని, తర్వాత ఏం చేయాలో నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నట్లు తెలిపారు. రైతులకు న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. పోగాకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# నల్లమడ డ్రెయిన్ పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 20:**

నీటిపారుదల శాఖ మరియు డ్రైనేజీ శాఖల పరిధిలో నిర్వహించే ఆపరేషన్ మరియు నిర్వహణ పనులను తనిఖీ చేసి అధికారులకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పలుసూచనలు చేశారు. బాపట్ల జిల్లాలో నీటిపారుదల శాఖ మరియు డ్రైనేజి శాఖలు నిర్వహించే మరమ్మత్తుల పనులను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మరియు బాపట్ల శాసనసభ్యులు వేగేశిన నరేంద్ర వర్మ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తొలుత జిల్లెలమూడి గ్రామంలోని నల్లమడ వాగులో కోతకు గురైన కరకట్ట ప్రాంతాన్ని వారు సందర్శించారు. నల్లమడ వాగులో పేరుకుపోయిన మట్టిని తొలగించాలని,వాగు విస్తీర్ణం పెంచాలని ఆయన అధికారులకు సూచించారు. నల్లమడ వాగు విస్తీర్ణతకు కావలసిన భూమి కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని బాపట్ల, రెవెన్యూ డివిజన్ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల జిల్లాకు నీటి సరఫరా చేసే పి టి ఛానల్ ను వారు తనిఖీ చేశారు. ఛానల్ నుండి నీటి సరఫరా నిలువుదల చేయడం వలన ఛానల్లోని ఇసుక మెటలను తొలగించాలని ఆయన అధికారులకు తెలిపారు. బాపట్ల కు చెందిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లోని పూడికలను తొలగించి, ట్యాంక్ యొక్క విస్తీర్ణాన్ని పెంచి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలన్నారు.దానికి సంబంధించి ప్రతిపాదన తయారు చేయాలని నీటిపారుదల శాఖ ఎస్.ఈ కి జిల్లా కలెక్టర్ సూచించారు. బాపట్లకు సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నుండి నీటి సరఫరాను 35 రోజులు నుండి 60 రోజులకు పెంచాలన్నారు. తదుపరి నరసాయపాలెంలోని చెరుకూరు ట్యాంక్ చానల్లోని గుర్రపుటెక్క, తూటుకాడ తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ మరియు బాపట్ల శాసనసభ్యులు ప్రారంభించారు. నర్సాయపాలెం పంచాయితీ ప్రజలు వారి పంచాయితీలోని సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీలో చెత్త సేకరణ విషయమై వారు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నర్సాయపాలెం పంచాయతీ సెక్రెటరీ రాజును జిల్లా కలెక్టర్ చెత్త సేకరణ విషయమై ప్రశ్నించారు. ప్రతి ఇంటిలో తడి చెత్త,పొడి చెత్తను వేరు చేసి చెత్తను సేకరించాలని, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ లో పడేవేయాలని, ఎక్కడపడితే అక్కడ పడవేసినట్లయితే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఇంట్లోనే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి అందించుటకు గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సేకరించిన చెత్తను సమాధుల్లో పడవేయటకు గల కారణాలపై పంచాయతీ సెక్రెటరీని ఆయన ఆరా తీశారు. పంచాయతీకి ఎస్ డబ్ల్యూ పిసి ల్యాండ్ కొరకు జిల్లా రెవెన్యూ అధికారికి ప్రతిపాదన పంపాలని జిల్లా కలెక్టర్ పంచాయతీ సెక్రటరీకి సూచించారు. తదుపరి జిల్లా కలెక్టర్ మరియు బాపట్ల శాసనసభ్యులు నల్లమడ వాగు లాకులను పరిశీలించారు. నల్లమడ వాగు లాకుల గురించిన వివరాలను



నీటిపారుల శాఖ ఎస్.ఈ ని అడిగి తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు అక్కడ మొక్కలు నాటారు. నీటిపారుదల శాఖ మరియు డ్రైనేజీ శాఖలో మంజూరైన పనులన్నింటినీ ఏకకాలంలో యుద్ధ ప్రాతిపదికన నిర్దేశించిన కాలంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నీటిపారుదల శాఖ ఎస్.ఈ వెంకటరత్నం, డ్రైనేజీ శాఖ ఈ. ఈ మురళీకృష్ణ, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, బాపట్ల తహసీల్దార్ సలీమా, నీటిపారుదల శాఖ మరియు డ్రైనేజీ శాఖలకు చెందిన డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలను సత్వరం పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశం





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 20**

క్షేత్రస్థాయిలో ఎలాంటి పెండింగ్ లేకుండా రెవెన్యూ సమస్యలను సత్వరం పరిష్కరించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ తో కలసి రెవెన్యూ అధికారులతో సమావేశమై, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) లో వచ్చిన అర్జీల పరిష్కారం, జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ, భూఅప్పగింత, రీసర్వే, రెవెన్యూ సర్వీసులు, వాటర్ టాక్స్ తదితర అంశాలపై రెవెన్యూ డివిజనల్ అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మంజూరు కాబడిన లేదా ప్రతిపాదించిన వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, భూ అప్పగింత ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా మండలాల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అందుకనుగుణంగా పనిచేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో మరియు రెవెన్యూ సదస్సు లో వచ్చిన అర్జీలను నిశితంగా పరిశీలించి సమస్యను అర్థం చేసుకొని అనాలసిస్ చేసి నాణ్యతతో పరిష్కారం చూపాలన్నారు. ఆర్జీల పరిష్కారానికి సంబంధించి ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేసిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సక్రమంగా ఎండార్స్మెంట్ చేశారా లేదా పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్, డివిజనల్ అధికారులను ఆదేశించారు. ప్రతి వారం రెవెన్యూ అంశాలపై వచ్చే ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత తహసిల్దార్ల తో మాట్లాడుతూ నాణ్యతతో అర్జీల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్, డివిజనల్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో డివిజనల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమించుకునే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ చట్టాలు, రెవెన్యూ అంశాలపై రెవెన్యూ అధికారులు పూర్తి అవగాహన కలిగి పని చేయాలన్నారు. రెగ్యులరైజేషన్ స్కీం 2025 ప్రక్రియ పై రెవెన్యూ డివిజనల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అందుకనుగుణంగా ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో వాటర్ ట్యాక్స్ వసూలు పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. హౌస్ సైట్ పట్టాల కొరకు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. భూముల రీసర్వే ప్రక్రియ రెవెన్యూ శాఖలో అతి ముఖ్యమైన అంశమన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించకుండా రీసర్వే ప్రక్రియ పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వక క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు తయారు చేసి పంపాలన్నారు.

ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డీఓ లు లక్ష్మిప్రసన్న, వెంకట శివరామిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు వరకుమార్, సత్యనారాయణ, శ్రీధర్, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాస్, వివిధ సెక్షన్స్ సుపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



**కందుకూరు పెన్ పవర్, మే 20**

కందుకూరు టౌన్ వైడ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో కోటేశ్వర దియేటర్ లో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గుర్రం శ్రీకాంత్,టౌన్ వైడ్ ఫ్యాన్స్ అధ్యక్షులు కూనం నరేంద్ర, కందుకూరు మండల అధ్యక్షులు అలా రంగారావు ,ఉపాధ్యక్షులు పొడపాటి సురేష్,గుర్రం మని, దినేష్,శ్యామ్,మహేంద్ర,ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఒంగోలు నియోజకవర్గ మినీ మహానాడు






**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 20**

బుధవారం సాయంత్రం 05:00 గంటలకు ఒంగోలు నియోజకవర్గ మినీ మహానాడు ను గుంటూరు రోడ్డు లోని ఎన్టీఆర్ భవన్ నందు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఒంగోలు శాసనసభ్యులు కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ పాల్గొంటారని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి టిడిపి మండల,నగర పార్టీ అధ్యక్షులు, డివిజన్,గ్రామ కమిటీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కుటుంబ సాధికార సభ్యులు,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తప్పక పాల్గొన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## పిడుగుపాటు మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 20**

చిలకలూరిపేట: పొలంపనులకు వెళ్లి పిడుగుపాటుతో మరణించిన షేక్ పర్వీన్ కుటుంబానికి ప్రభుత్వం అందచేసిన రూ.50వేల ఆర్థికసాయం చెక్కును మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం అందచేశారు. యడ్లపాడు మండలం కారుచోల గ్రామానికి చెందిన షేక్ పర్వీన్ ఈ నెల 14వ తేదీన కూలిపనులకు వెళ్లినప్పుడు పిడుగుపడటంతో అక్కడికక్కడే మృతిచెందింది. ఆమె మరణ వార్త తెలిసిన వెంటనే మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన ప్రత్తిపాటి, తాజాగా ఆమె భర్త జాన్ సైదాకు ఆర్డీవో మధులత సమక్షంలో రూ.50వేల చెక్కును అందచేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సాయం కూడా త్వరలోనే అందేలా చూస్తానని ప్రత్తిపాటి చెప్పారు. భార్య మృతితో అధైర్యపడకుండా పిల్లలను జాగ్రత్తగా చదివించి ప్రయోజకుల్ని చేయాలని ప్రత్తిపాటి సైదాకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కామినేని సాయిబాబు, కారుచోలా గ్రామా నాయకులు పాల్గొన్నారు.



# నేటి యువతరానికి ఆదర్శ ప్రాయులు టంగుటూరి ప్రకాశం పంతులు

## - ఏ.కే.యూలో ప్రకాశం పంతులుకు ఘనంగా నివాళులు



**కందుకూరు పెన్ పవర్,మే 20**

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి, తెలుగుజాతి గర్వించ దగిన మహానేత స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు 68వ వర్ధంతి వేడుకలను మంగళవారం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిపాలనా భవనం వద్ద ఏర్పాటు చేసిన ప్రకాశం పంతులు నిలువెత్తు చిత్ర పటానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి,హరిబాబు,యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలామణి, సిడిసి డీన్ ప్రొఫెసర్ జి.సోమ శేఖర తదితరుల ఆద్వర్యంలో పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు బాల్యంలో ఎన్నో ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ, మొక్కవోని ధైర్యం, పట్టుదల, ఆత్మ విశ్వాసంతో వాటన్నింటినీ అధిగమించి లక్ష్య సాధనయే పరమావధిగా భావించి, ఉన్నతమైన చదువులు చదివి తెలుగుజాతి గర్వించ దగిన మహనీయులుగా ప్రజల హృదయాలలో శాశ్వతమైన స్థానాన్ని సంపాదించు కున్నారని ఆయన కొనియాడారు.అంతే కాకుండా స్వాతంత్ర సమర యోధునిగా భారతావని దాస్య శృంఖలాలను తొలగించి స్వేచ్ఛగా ప్రతి భారతీయుడు జీవించే విధంగా స్వాతంత్ర్య ఫలాలను అందించడంలో ఉమ్మడి మదరాసు రాష్ట్రం తరుపున పనిచేసిన గొప్ప స్వాతంత్ర్య సమర యోధులు, న్యాయవాది ప్రకాశం పంతులు అని ప్రొఫెసర్ మూర్తి పేర్కొన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ ఎటువంటి స్వార్థం లేకుండా తన జీవితాన్ని ప్రణంగా పెట్టి ప్రజా సంక్షేమం,ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం శక్తి సామర్థ్యాలను వినియోగించి కృషి చేసిన మహనీయులు టంగుటూరి ప్రకాశం పంతులు అని కొనియాడారు.ఆయన జీవితం నేటి సమాజానికి, యువతరానికి ఆదర్శం గా నిలుస్తోందని హరిబాబు పేర్కొన్నారు.ప్రకాశం పంతులు స్మృతికి చిహ్నంగా ఆయన జన్మ స్థలమైన ఒంగోలు ప్రాంతానికి ప్రకాశం జిల్లా అని, ఒంగోలులో నూతనంగా ఏర్పడిన విశ్వ విద్యాలయానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ అని నామకరణం చేయడం జరిగిందని పలువురు వక్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, సిడిసి డీన్ ప్రొఫెసర్ జి సోమ శేఖర లతో బాటు బోధన, బోధనేతర సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ కళాశాలలో జరిగిన ఏపీ ఈఏపీ సెట్ పరీక్షలు

**చీరాల, పెన్ పవర్, మే 20**

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో ఏపీ ఈఏపీ సెట్ పరీక్షలు పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనవా రామకృష్ణారావు మంగళవారం;ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో జెఎన్టియు కాకినాడ వారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఫార్మసీ, అగ్రికల్చర్ లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 ను కళాశాలలోని అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్స్ లో నిర్వహించడం జరిగిందన్నారు. మంగళవారం;జరిగిన ఆన్ లైన్ పరీక్షలకు ఉదయం 176 మంది విద్యార్థులుకు 159 మంది, సాయంత్రం 175 మంది విద్యార్థులకు 167 హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జేఎన్టీయూ కాకినాడ వారిచే నియమించబడిన అబ్జర్వర్ పరీక్షలు సజావుగా జరిగేటట్లు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పరీక్షలకు హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు, సంరక్షకులకు మంచినీటి సౌకర్యం ఇతర సదుపాయాలు



ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**కందుకూరు పెన్ పవర్, మే 20**

ప్రకాశం ప్రభుత్వ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నందు బ్లడ్ పాకెట్స్ సంఖ్య తక్కువగా ఉంది అని తెలుసుకోని, కందుకూరు ఎన్టీఆర్ ఫ్యాన్స్ స్వయం గా ముందుకు వచ్చి కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు బ్లడ్ ప్యాకెట్స్ సంఖ్యా పెంచాలి అని ఉద్దేశంతో కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆత్మోట మధుబాబు మాట్లాడుతూ కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు పెద్ద సంఖ్యలో గైనిక్ ఆపరేషన్ లు జరుగుతుండగా బ్లడ్ బ్యాంక్ నందు బ్లడ్ ప్యాకెట్స్ సంఖ్య తక్కువగా ఉండటంతో ప్రజలు బ్లడ్ ప్యాకెట్స్ కోసం ఒంగోలు, కావలి బ్లడ్ బ్యాంక్స్ కేంద్రాలకు వెళ్తున్నారని తెలుసుకొని ప్రజలకు ఇబ్బంది రాకుండా మా వంతుగా మా అభిమాన నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మా వంతుగా 25 మంది రక్తదానం చేసినట్లు అని తెలియజేశారు. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్ డాక్టర్ షాజావుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రి నుండి బ్లడ్ ప్యాకెట్ సంఖ్య పెంచేందుకు ముందుకు వచ్చిన కందుకూరు ఎన్టీఆర్ ఫ్యాన్స్ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తిని ఇతర అభిమాన సంఘాలకు కొనసాగించి ఆదర్శంగా నిలవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు బెల్లం మనోజ్ నాగరాజు సాయి ప్రకాష్, పసుపులే నరేష్, సాయి తరుణ్, శ్రీకాంత్ మరియు అభిమానులతో పాటు ఏరియా హాస్పిటల్ సిబ్బంది రామారావు, శ్రీలత, విజయ, ఆదాము తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లి కుమార్తెను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు పెన్ పవర్, మే 20**

పట్టణంలోని తానికొండవారి కొష్టాలు నకు చెందిన మర్రిపూడి సింగయ్య కుమార్తె హారిక చౌదరి వివాహం సందర్భంగా మంగళవారం ఇంటి వద్ద జరిగిన నలుగు కార్యక్రమానికి హాజరై హారిక చౌదరిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షుడు నార్నె రోశయ్య తదితరు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# గార్డ్స్ ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 20 :**

జ్ఞనేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో మంగళవారం ఆ సంస్థ కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం కార్యదర్శి చేవూరి కృష్ణ మూర్తి, లాలూ దాదాసాహెబ్ సేవా సమితి అధ్యక్షులు షేక్ సిద్ధాంతి కరిముల్లా పాల్గొని ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం సర్వస్వం దారాదత్తం చేసిన గొప్ప స్వతంత్ర సమరయోధుడు ప్రకాశం పంతులు అన్నారు. ఆయన విగ్రహం ఏర్పాటు చేసేందుకు ఔత్సహికులు ముందుకు రావాలన్నారు. గార్డ్స్ సలహాదారులు మాజీ ఎజిపి, దాసరి చిట్టిబాబు మాట్లాడుతూ విగ్రహం ఏర్పాటుకు తమ వంతు సాయం చేసేందుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు కృష్ణుడు, ధూళిపాళ



శ్రీనివాసరావు, జెవివి రాష్ట్ర కార్యదర్శి దార్ల బుజ్జిబాబు గార్డ్స్ ప్రతినిధులు రవి, న్యాయవాది ఇనగంటి శివ నాగరాజు, ఉపాధ్యక్షులు గేరా యాకోబు, కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, సభ్యులు షేక్ బాజీ, కుల్లి రాజా తదితరులున్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం






**కావలి పెన్ పవర్. మే 20**

కావలి పట్టణంలో కోరిడ్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో పనిచేయుచున్న కోరిడ్ సంస్థ వాలంటీర్లకు మరియు గ్రామ ప్రజలకు ఉచితంగా నిపుణులైన వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, అవసరమైన వారికి ఉచితముగా మందులు పంపిణీ చేయడం జరిగినది. ఈ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు రావేల జైపాల్ మాట్లాడుతూ, కావలి చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల్లో మంగళవారం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని, అలాగే ప్రతి గ్రామంలో నెలకి రెండుసార్లు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే కొరిడ్ సంస్థ ఆధ్వర్యంలో చేయుచున్న సేవా కార్యక్రమాలు మరియు ఉచిత వైద్య శిబిరాలు కావలి రూరల్ మండలంలోని ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ సూపర్వైజర్ దంతం సునీల్, వాలంటీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అండగా రాయపాటి శైలజ పోరాడిన తీరు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

**అమరావతి పరిరక్షణ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి మహిళలు, రైతులకు అండగా నిలిచి, వారిని ప్రోత్సహిస్తూ నిరంకుశ ప్రభుత్వంపై రాయపాటి శైలజ పోరాడిన తీరు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది.:మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 20 :**

చిలకలూరిపేట : మంచి నాయకత్వ లక్షణాలు ఉన్న కుటుంబం నుంచి వచ్చిన శైలజ, అమరావతి ఉద్యమంలో కీలక భూమిక పోషించిడం రాష్ట్రానికే గర్వకారణమని, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన ఆమె భవిష్యత్ లో చట్టసభల్లో కూడా తన గళం వినిపిస్తుందనే నమ్మకముంది. మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ గా శైలజ మహిళల సంక్షేమం, భద్రతకు అధిక ప్రాధాన్యమిచ్చి ఆ పదవికే గొప్ప పేరుప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానీ ప్రత్తిపాటి అన్నారు. గుంటూరులో శ్రీ కన్వెన్షన్ లో సోమవారం రాత్రి జరిగిన రాయపాటి శైలజ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే, ఛైర్మన్, మేయర్ పలువురు రాష్ట్ర స్థాయి నాయకులతో కలిసి పాల్గొని ఆమెను సత్కరించి, ప్రత్యేకంగా అభినందనలు తెలియచేశారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు

## గురువారం ప్రమాణం స్వీకారం చేయనున్న మాలేపాటి



**కావలి పెన్ పవర్ మే 20**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ కావలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పార్టీ మాలేపాటి సుబ్బానాయుడు కి ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ పదవి నారా చంద్రబాబు నాయుడు ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేసిన మాలేపాటి అభిమానులు దగదర్తి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు. తమ అభిమాన నాయకుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గురువారం రోజున అమరావతిలో తన పదవీ ప్రమాణ స్వీకారం మహోత్సవం జరుగునున్నట్లు తెలుసుకున్న మాలేపాటి అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉత్సాహ సంతోషముతో ఉన్నారు గతంలో తెలుగుదేశం పార్టీకి మాలేపాటి అందించిన సేవలను గుర్తించి నామినేటెడ్ పోస్ట్ ను ఇవ్వడం జరిగిందని, అలాగే తెలుగుదేశం పార్టీ కష్టపడిన నాయకులకు, కార్యకర్తలను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తానని ప్రస్తుత ముఖ్యమంత్రి




నారా చంద్రబాబు నాయుడు గతంలో చెప్పిన విధంగా, రాష్ట్రంలో కష్టపడ్డ ప్రతి నాయకునికి కార్యకర్తకి పదవులు ఇవ్వడం నాయకుల్ని కార్యకర్తలని ప్రోత్సహించడమని మాలేపాటి తెలిపారు. అలాగే నా మీద నమ్మకం ఉంచి నాకు పదవీ బాధ్యతలు అప్పచెప్పిన పార్టీకి రుణపడి ఉంటానని, అలాగే నాసహచర మంత్రులు తెలుగుదేశం పార్టీ నాయకులకు, మిత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పార్టీని బలోపేతం చేసేందుకు నిరంతరము నేను, నా కుటుంబం పార్టీ కార్యకర్తలకి ఎల్లవేళలా తోడుంటానని ఈ సందర్భంగా తెలిపారు. గురువారం రోజున ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని ఈ





సందర్భంగా తెలియజేశారు.

# సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు....

### రోడ్డు ప్రమాదాలు 50 శాతం తగ్గాలి.....
### రహదారి భద్రతా నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోండి....
### పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు...




**నరసరావు పేట,పెన్ పవర్ బ్యూరో మే 20**

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను 50 శాతం తగ్గించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. జిల్లాలో సగటున నెలకు 50 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని.. అత్యవసరంగా ప్రమాదాల సంఖ్య 25 కి తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. 2023, 2024 సంవత్సరాలలో జిల్లాలో వరసగా 576, 612 రోడ్డు ప్రమాదాలు జరుగగా.. 2025 లో ఏప్రిల్ నాటికి 263 ప్రమాదాలు జరిగాయన్నారు. 2024 లో రోడ్డు ప్రమాదాలలో 380 మంది మరణించగా.. 2025లో నాలుగు నెలల కాలంలో 152 మరణాలు సంభవించాయన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాస రావు జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం, మాదక ద్రవ్యాల నిరోధక సమన్వయ సమావేశం నిర్వహించారు. టూ వీలర్లు, భారీ వాహనాలు అత్యధిక ప్రమాదాలకు కారణమవుతున్నాయన్నారు. జిల్లాలో రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని, రోడ్లపై నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# మన్నవ అద్వైత్ చౌదరి జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం






**కావలి పెన్ పవర్ మే 20**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఆయన మనవ రవిచంద్ర మనుమడు అద్వైత్ చౌదరి జన్మదిన సందర్భంగా మంగళవారం కావలి అన్నా క్యాంటీన్లో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఉచితంగా పేదలకు అందించడం జరిగింది. ప్రతి సంవత్సరం తన మనవడు, మనవరాలు పుట్టినరోజు సందర్భంగా అన్నదానం వస్త్ర దాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తెలిపారు.ప్రతి సంవత్సరం పుట్టినరోజునాడు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర పేదలకు దుప్పట్లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కావలి పట్టణంలో ఎన్నో సంవత్సరం నుంచి పార్టీకి సేవలందిస్తున్న మన్నవ తను కుమారులు ఇతర దేశాల్లో ఉండి కూడా కావలి పై మమకారాన్ని పెంచుకుని జన్మదిన సందర్భంగా ఇటువంటి కార్యక్రమాలు




చేయడం అభినందనీయమని, కావలి పట్టణ ప్రజలు వారి అభిమానులు తెలపడం విశేషం. ఈ కార్యక్రమంలో మన్నవ అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారంపూడి ఉపాధ్యక్షుని సన్మానించిన కాపు సంఘం నేతలు





**కారంపూడి పెన్ పవర్ మే 20:**

కారంపూడి మండల పరిషత్ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన గాడిపర్తి రమాదేవి పూర్ణయ్యలను కాపు సంఘం నేతలు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఉపాధ్యక్షునిగా మండలంలో పేరు ప్రఖ్యాతలు అభివృద్ధి పథంలో తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ అధ్యక్షుడు బొమ్మిన శేషగిరిరావు. పెనుగొండ్ల రాంబ్రహ్మం. జక్కా నరసింహారావు. వీరయ్య. పలిశెట్టి రాఘవ. వెంకటేశ్వర్లు. హనుమంతరావు. ఆపరేటర్ కొండ. తోట అబ్బాయి. చింతపల్లి రామ్మూర్తి. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దిగ్భ్రాంతి తక్షణ చర్యలకు ఆదేశం

**చీరాల,పెన్ పవర్ , మే 20**



చీరాల మండలం వాడరేవు విహారానికి వచ్చి ముగ్గురు విద్యార్థులు మృతి చెందటం, మరికొందరు గాయపడటం పట్ల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులతో పాటు వైద్య సిబ్బందితో మాట్లాడారు. వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు అధికారులతో పాటు పార్టీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు సహకరించాలని సూచించారు.

## రోడ్డుపై వడ్లు పోసి రైతుల ధర్నా

**మెదక్: పెన్ పవర్:** శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ముందు తూప్రాన్ నర్సాపూర్ రహదారిపై మొలకెత్తిన వడ్లు రోడ్డుపై పోసి రైతులు ధర్నాకు దిగారు. నెల రోజులుగా వడ్లు కొనుగోలు చేయడం లేదంటూ ఆందోళన, ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలంటూ డిమాండ్ చేసారు. రైతు తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సహకార సంఘం సీఈవో ను స్థానిక ఎమ్మెల్యే ఆదేశించారు.

## పేపర్ బోర్డు పేరుతో రియల్ దందా

**ఖమ్మం, మే 20, పెన్ పవర్:** పరిశ్రమల స్థాపనకు కారు చౌకగా ప్రభుత్వ భూములు పొంది నామమాత్రంగా పరిశ్రమలు స్థాపించినట్టు చేస్తూ ప్రభుత్వ భూము ల్లో అక్రమ వెంచర్లతో స్థిరాస్తి వ్యాపారం జో రుగా సాగుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జి ల్లా చుంచుపల్లి మండలం, రామాంజనేయ కాలనీ పరిసర ప్రాంతంలో యదేచ్ఛగా ప్ర భుత్వ భూముల్లో అక్రమ వెంచర్లు గెలుస్తున్నాయి. సర్వే నెంబరు 137/1. 20 కుంటల ప్రభుత్వ భూమి కబ్జా చేసి ఈ భూమికి త ప్పుడు సర్వే నెంబర్ 137/2/%ూ% చూపి ప్రైవే ట్ పట్టా భూమి పేరుతో కాగితాలు సృష్టించారు. 2004 సంవత్సరంలో విజయవాడ కు చెందిన నాగ వెంకట శ్రీలక్ష్మి ఈ భూ మిని కొనుగోలు చేసి, బండా రామిరెడ్డి వద్ద నుండి ఓ అట్టల ఫ్యాక్టరీ నిర్మాణం చేశారు. ఈ ఫ్యాక్టరీ కి ఎలాంటి అనుమతులు లేవని ఆరోపణలు ఉన్నాయి. మరో చోట ఉన్న శ్రీ పద్మాలయ పేపర్ బోరడ్స్ అనే ఫ్యాక్టరీ అ నుమతు లను చూపుతూ, ప్రభుత్వానికి చె ల్లించాల్సిన పన్నులకు వేగనామం పెట్టారని ఆరోపణలు వస్తున్నాయి. పద్మాలయ పేపర్ బోరడ్స్ పాల్వంచ మండలం దంతాల బోర గ్రామానికి చెందిన ఒక గిరిజనుడిని బినామీగా నమోదు చేసినట్లు సమాచారం. ఇటీ వల బినామీ గిరిజనుడికి, కర్మాగారం నిర్వహకులకు మనస్పర్ధలు వెలబడటంతో విష యం వెలుగు చూసింది. ఒకవైపు అనుమతు లు లేకుండా అట్టాల ఫ్యాక్టరీ నడుపుతూ, మ రోవైపు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ వెంచర్లతో భూదందా సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇంత జరుగుతున్న రెవెన్యూ, పంచాయతీ, పరిశ్రమల అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం తో పెద్ద మొ త్తంలో డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఈ స్థలంపై ఎల్ టి ఆర్ కేసులు నమోదైన ఎటు తెలుస్తోంది. జిల్లా కలెక్టర్ కల్పించుకొని చెంచుపల్లి మండలం ఇండస్ట్రియల్ పార్కు ఏరియాలో జరుగుతున్న భూధందా పై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ భూములను పరిర క్షించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## రక్తం రహదారి ఘోర రోడ్డు ప్రమాదం

**వికారాబాద్: పెన్ పవర్:** వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ సమీపంలో నేషనల్ హైవే 163 పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని డిన్నర్ కు వెళ్లి వెళ్తున్న ఒక బస్సు, వెనుక నుంచి ఢీ కొట్టింది. బస్సులో సుమారు 60 మంది ఉన్నట్టు సమాచారం. నలుగురు బస్సులో ఇరుక్కుని మృతి చెందారు. స్థానికులు పోలీసులు మృతదేహాలను అతి కష్టంగా బయటకు తీసారు. పరిగి లో డిన్నర్ కు హాజరై తిరిగి తమ గ్రామానికి ట్రావెల్స్ బస్సులో వెళుతుండగా ఘటన జరిగింది. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందన వెల్లి గ్రామానికి చెందినవారుగా గుర్తించారు. క్షతగాత్రులను మృతదేహాలను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

**పరిగి : పెన్ పవర్:** చందన వెల్లి గ్రామానికి చెందిన నలుగురు మృతి పట్ల చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. షాబాద్ మండలం చందన వెల్లి గ్రామ వాసులు శుభకార్యానికి హాజరై తిరిగి వస్తుండగా పరిగి మండలం రంగాపూర్ సమీపంలో నేషనల్ హైవే పై రాత్రి ప్రమాదవశాత్తూ ఘోర రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై వికారాబాద్ లోని ఈషా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారి దగ్గరికి వెళ్ళి అయన , పరామర్శించారు. తరువాత
అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలన్నారు.

## కృత్రిమ అవాసాలను విడుదల చేసిన మంత్రి అచ్చెన్నాయుడు



**విశాఖపట్నం: పెన్ పవర్:** విశాఖలోని జాలారి ఎండాడ సము ద్రంలో రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృత్రిమ ఆవాసాలను విడుదల చేశారు. వీటి ఏర్పాటుతో మత్స్య సంపద వృద్ధి చెంది మత్స్యకారుల జీవనో పాధి మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. ఉత్తరాంధ్రలో మొదటి విడతగా 22 యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని, భవిష్యత్తులో ఇతర జిల్లాల్లోనూ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## భారీ వర్షానికి బెంగళూరు అతలాకుతలం

**బెంగళూరు: పెన్ పవర్:** కర్ణాటక రాజధాని బెంగ ళూరులో వర్ష బీభత్సం సృష్టించిం ది. నగరవ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించింది. పలు లోతట్టు ప్రాంతాలతో పాటు వాహనాలు నీట మునిగాయి. రోడ్ల పైకి నీరు చేరడంతో వాహనదారు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నా రు. రహదారులపై నీళ్లు చెరువుల ను తలపించాయి. హెణ్ణూరు ప్రాం తంలోని ఓ అనాథాశ్రమంలోకి వర్షపు నీరు చేరడంతో వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం దాకా మంచాల పైనుంచి దిగే పరిస్థితి లేదు. కేఆర్ పురం పరిధిలోని సాయి లేఅవుట్లో ప్రజలు రెండో రోజూ ఇళ్ల నుంచి బయటకు రాలేకపోయారు. కాలనీలోని పలు ఇళ్లలోకి నీరు చేరింది. నెలమంగళ మార్గంలో జాతీయ రహదారి సర్వీ స్ రోడ్లపై నాలుగు అడుగులకుపైగా నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

# వాట్సాప్ తో జరాభద్రం..

**హైదరాబాద్, మే 20, పెన్ పవర్:** ప్రస్తుత కాలంలో ప్రతి మొబైల్ లో వాట్సాప్ తప్పనిసరిగా ఉంటుంది. విద్యార్థుల నుంచి ఉద్యోగులు, వ్యాపారులు, మహిళలు అందరూ వాట్సాప్ తోనే చాటింగ్ చేస్తూ ఉంటారు. ఫ్యామిలీ, స్నేహితులు, ఉద్యోగులు ఇలా అందరూ ఆన్లైన్లో కలుసుకునే వేదికగా వాట్సాప్ ప్రధానంగా నిలుస్తుంది. వాట్సాప్ ద్వారా కేవలం సాధారణ మెసేజ్లు మాత్రమే కాకుండా కంపెనీకి సంబంధించిన విలువైన మెసేజ్లను కూడా పంపిస్తూ ఉంటారు. అయితే ఇలాంటి సమయంలో వాట్సాప్ వాడేవారు జాగ్రత్తగా ఉండాలని సాంకేతిక నిపుణులు సూచిస్తున్నారు. అయినా కొందరు సైబర్ నేరగాళ్లు రకరకాల పద్ధతిలో మోసాలు చేస్తున్నారు. తాజాగా వాట్సాప్ లో కొత్తరకం మోసం బయటపడింది. అదేంటంటే? వాట్సాప్ లో వినియోగదారుల ప్రవేశిక కోసం మాతృ సంస్థ మేధా ఎప్పటికప్పుడు సేఫ్టీ ఫీచర్స్ను అందుబాటులో ఉంచుతుంది. ఇప్పటికే ఎన్నో రకాల ఫీచర్స్ ను అందుబాటులోకి తెచ్చిన మెటా వినియోగదారుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కొత్తగా ఫీచర్స్ ను అందుబాటులోకి తీసుకొస్తుంది. తాజాగా వాట్స్అప్లో వినియోగదారులు మోసపోయే ప్రమాదం ఉందని గుర్తించిందిఇప్పటికే గుర్తుతెలియని మెసేజ్లను ఓపెన్ చేయవద్దని సాంకేతిక నిపుణులు తెలుపుతున్నారు. అలాగే. %ూజూ=% వంటి మెసేజ్లు కూడా వినియోగదారుల ఖాతాలను ఖాళీ చేస్తాయని అప్రమత్తం చేసింది. అయితే తాజాగా కొత్త రకం మోసాన్ని బయటపెట్టింది. కొందరు సైబర్ నేరగాళ్లు ఒక ఇమేజ్ ని పంపిస్తారు. బైనరీ కోడ్ తో ఉన్నాయి ఇమేజ్ ని ఓపెన్ చేయగానే మాల్వేర్ మొబైల్ లోకి ప్రవేశిస్తుంది. ఆ తర్వాత వినియోగదారుడి ఖాతాకు సంబంధించిన సమాచారం సైబర్ నేరగాళ్లకు వెళ్లిపోతుంది. దీంతో ఓటీపీ వంటి మెసేజ్లు హ్యాక్ కు గురి




అవుతాయి. అందువల్ల గుర్తుతెలియని ఫోన్ నెంబర్ నుంచి వచ్చే ఇమేజ్ ని ఓపెన్ చేయవద్దని సాంకేతిక నిపుణులు తెలుపుతున్నారు. ఇప్పటికే ఇలాంటి ఇమేజ్ ని ఉపయోగించి మోసపోయారని గుర్తించింది. అందువల్ల ఇకనుంచి అయినా జాగ్రత్తగా ఉండాలని వాట్సాప్ సైతం హెచ్చరిస్తోంది. అయితే వాట్సాప్ లో సేఫ్టీ కోసం ఎన్నో రకాల ఫీచర్స్ ఇప్పటికీ అందుబాటులోకి వచ్చాయి. అయినా కొందరు వినియోగదారుల అవగాహన లేని తో చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి తరుణంలో వాట్సాప్ లో ఉపయోగించేవారు గుర్తుతెలియని గ్రూపులో గానీ గుర్తు తెలియని నెంబర్లో గాని చాటింగ్ చేయవద్దని చెబుతున్నారు. గుర్తుతెలియని నియమాలలో మినిమం మెసేజ్ పెట్టిన వారికి వాట్సాప్ ఇన్ఫర్మేషన్ వెళ్లిపోతుందని అంటున్నారు. అంతేకాకుండా మొబైల్ కి సంబంధించిన సమాచారం సైబర్ నేరగాళ్లు తెలుసుకునే ప్రమాదముంది. మరోవైపు వినియోగదారుల ఎంటర్టైన్మెంట్ కోసం ఎన్నో రకాల ఫీచర్స్ అందుబాటులోకి వస్తున్నాయి. అయితే వీటిని ఉపయోగించే విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలని అంటున్నారు. వీడియో లింకులతోనూ కొందరు ఓన్ ఇన్ఫర్మేషన్ తెలుసుకుంటున్నారు. తెలిసిన గ్రూపుల్లోనూ కొందరు ఇలాంటి రకమైన మెసేజ్లు ఉంచడం వల్ల అవగాహన లేకుండా వాటిని ఓపెన్ చేస్తున్నారు. ఇకనైనా ఇలాంటి మెసేజ్లు విషయంలో జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు.

# టర్కీ, అజర్ బైజాన్ లకు 75 శాతం పడిన పర్యాటకులు

**హైదరాబాద్, మే 20, పెన్ పవర్:**
జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాకిస్తాన్కు మద్దతు ప్రకటించిన తుర్కియే, అజర్బైజాన్లపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. తుర్కియే పాకిస్తాన్కు డ్రోన్లు, ఆయుధాలు సరఫరా చేయడం, అజర్బైజాన్ భారత దాడులను ఖండిస్తూ పాక్కు సంఘీభావం తెలపడంతో ఈ రెండు దేశాలపై బహిష్కరణ ఉద్యమం ఊపందుకుంది. హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల పర్యాటకులు తమ వేసవి సెలవు ప్రణాళికలను రద్దు చేసుకుంటూ ఈ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటున్నారు. వేసవి సెలవుల సీజన్లో తుర్కియే, అజర్బైజాన్లు తెలుగు రాష్ట్రాల పర్యాటకులకు ఆకర్షణీయ గమ్యస్థానాలుగా ఉంటాయి. ఈ ఏడాది దాదాపు లక్ష మందికి పైగా పర్యాటకులు ఈ దేశాలను సందర్శించేందుకు ప్రణాళికలు రూపొందించారని అంచనా. అయితే, ఈ రెండు దేశాలు పాకిస్తాన్కు మద్దతుగా నిలవడంతో హైదరాబాద్లో కేవలం రెండు మూడు రోజుల్లోనే 10 వేల మందికి పైగా పర్యాటకులు తమ బుకింగ్లను రద్దు చేసుకున్నారని వాల్మీకి టూర్స్ అండ్ ట్రావెల్స్ వ్యవస్థాపకుడు హరికిషన్ వెల్లడించారు. ట్రావెల్ ఏజెన్సీస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కూడా తుర్కియే, అజర్బైజాన్లకు కొత్త బుకింగ్లను నిలిపివేయాలని సూచించింది, దీంతో టూర్ ఆపరేటర్లు ఈ దేశాలకు సంబంధించిన ప్రమోషనల్ ఆఫర్లను ఉపసంహరించారు.
రద్దుల ఇదే కారణం..
హైదరాబాద్: గత వారంలో తుర్కియేకు 22%, అజర్బైజాన్కు 30% బుకింగ్లు రద్దయ్యాయి.
తెలుగు రాష్ట్రాలు: ఆంధ్రప్రదేశ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ తుర్కియే, అజర్బైజాన్లకు పర్యాటకులను పంపడం పూర్తిగా నిలిపివేసింది. ఏటా ఈ రెండు దేశాలకు 8 వేల మంది పర్యాటకులు వెళ్లేవారని అంచనా.
జాతీయ స్థాయి: మేక్మైట్రిప్, ఈజ్మైట్రిప్ వంటి ప్రముఖ ట్రావెల్ సంస్థలు తుర్కియే, అజర్బైజాన్లకు బుకింగ్లు 60% తగ్గినట్లు, రద్దులు 250% పెరిగినట్లు నివేదించాయి.
తుర్కియే, అజర్బైజాన్ ఆకర్షణలు..
తుర్కియే, అజర్బైజాన్లు చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి అందాలతో పర్యాటకులను ఆకర్షిస్తాయి. ఈ దేశాల్లోని కొన్ని ప్రముఖ ఆకర్షణలు.
తుర్కియేజి
ఇస్తాంబుల్: చారిత్రక హగీష్ సోఫియా మ్యూజియం, టోప్కపీ ప్యాలెస్, బ్లూ మసీదు వంటి ప్రదేశాలు పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తాయి.
కపడోసియా: హాట్ ఎయిర్ బెలూన్ రైడ్లు, పురాతన గుహ నివాసాలు ప్రసిద్ధి.
షాపింగ్: ఇస్తాంబుల్లోని గ్రాండ్ బజార్లో 4 వేలకు పైగా దుకాణాలు ఉన్నాయి, ఇక్కడ సాంప్రదాయ కార్పెట్లు, ఆభరణాలు, డ్రైఫ్రూట్స్ లభిస్తాయి.
ప్రీ%-%వెడ్డింగ్ షూట్లు: బాస్ఫరస్ నది తీరం, పురాతన కోటలు సినిమా, వివాహ షూటింగ్లకు ఆదరణీయం.
అజర్బైజాన్
బాకు: పాత నగరం (ఇచెరిషెహెర్) యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలం. షిర్వాన్షాహ్ ప్యాలెస్, మైడెన్ టవర్ ప్రసిద్ధి.
హైదర్ అలియేవ్ సెంటర్: ఆధునిక ఆర్కిటెక్చర్కు ప్రతీక, జహా హదీద్ రూపొందించిన ఈ కట్టడం పర్యాటకులను ఆకట్టుకుంటుంది.
ఫైర్ టెంపుల్: జొరాస్ట్రియన్ సంస్కృతికి చిహ్నం, చారిత్రక ప్రాముఖ్యత కలిగిన స్థలం.
బడ్జెట్ ఫ్రెండ్లీ: ఒక వారం పర్యటనకు రూ. 80 వేల నుంచి రూ. 90 వేలు మాత్రమే ఖర్చవుతాయి, ఇది భారతీయులకు సరసమైన గమ్యస్థానంగా చేసింది.
బాయ్కాట్ ప్రభావం
2024లో దాదాపు 3.3 లక్షల మంది భారతీయులు తుర్కియే, 2.4 లక్షల మంది అజర్బైజాన్ను సందర్శించారు, ఈ రెండు దేశాలకు రూ. 6,900 కోట్లకు పైగా ఆదాయాన్ని అందించారు. ప్రస్తుత బహిష్కరణ ఉద్యమంతో ఈ దేశాల టూరిజం ఆదాయంపై తీవ్ర ప్రభావం పడనుంది. తెలుగు రాష్ట్రాల నుంచి ఏటా 8 వేల మంది పర్యాటకులు ఈ దేశాలకు వెళ్తారని, ఇప్పుడు ఈ సంఖ్య గణనీయంగా తగ్గనుందని టూర్ ఆపరేటర్లు అంచనా వేస్తున్నారు. అదనంగా, భారత వాణిజ్య సంస్థ %జూూ×ు% తుర్కియే, అజర్బైజాన్లతో వాణిజ్య సంబంధాలను రద్దు చేయాలని 24 రాష్ట్రాల నాయకుల సమావేశంలో నిర్ణయించింది, దీంతో ఈ దేశాల ఆర్థిక నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. తుర్కియే, అజర్బైజాన్ టూర్లను రద్దు చేసుకుంటున్న తెలుగు పర్యాటకులు ప్రత్యామ్నాయంగా ఆసియా దేశాలను ఎంచుకుంటున్నారు. వీటిలో వియత్నాం ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఇతర గమ్యస్థానాల్లో దుబాయ్, మలేసియా, థాయ్లాండ్, ఇండోనేషియా ఉన్నాయి. కూకట్పల్లికి చెందిన ఓ ట్రావెల్స్ ప్రతినిధి మాట్లాడుతూ, “వియత్నాం బడ్జెట్ ఫ్రెండ్లీగా ఉండటమే కాకుండా, హనోయ్, హా లాంగ్ బే, హో చి మిన్ సిటీ వంటి ప్రదేశాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి” అని తెలిపారు.
తుర్కియే, అజర్బైజాన్ ప్రతిస్పందన
బహిష్కరణ ఉద్యమం నేపథ్యంలో తుర్కియే టూరిజం శాఖ భారతీయ పర్యాటకుల భద్రత, సంతృప్తికి కట్టుబడి ఉన్నామని, హోటళ్లు, రెస్టారెంట్లు ఎప్పటిలాగే ఆతిథ్యం అందిస్తాయని ప్రకటించింది. అయితే, ఈ హామీలు పర్యాటకుల నిర్ణయాన్ని మార్చలేకపోయాయి. అజర్బైజాన్ నుంచి ఇప్పటివరకు స్పష్టమైన ప్రతిస్పందన లేదు, కానీ టూరిజం రంగంలో నష్టం స్పష్టంగా కనిపిస్తోంది.

# బంగ్లా. పాకిస్తాన్ లకు భారత్ షాక్



**ముంబై, మే 20, పెన్ పవర్:**
భారత్తో కయ్యానికి కాలుదువ్వుతున్న పొరుగుదేశాలకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దౌత్యపరంగా, ఆర్థిక పరంగా గట్టిగా బుద్ధి చెబుతోంది. మనకు పొరుగునే ఉన్న చైనా, బంగ్లాదేశ్, పాకిస్తాన్ వంటి దేశాలు.. నిత్యం భారత్ అంటే అక్కసు వెళ్లగక్కుతున్నాయి. భారత్కు వ్యతిరేకంగా ఈ 3 దేశాలు పరస్పరం సహకారం అందించుకుంటున్నాయి. షేక్ హసీనా ప్రధానిగా ఉన్నంతవరకు భారత్కు మిత్రదేశంగా ఉన్న బంగ్లాదేశ్.. ఆమె గద్దె దిగిపోవడంతో ఒక్కసారిగా శత్రుదేశంగా మారిపోయింది. ఇక చైనా, పాకిస్తాన్ అయితే గత కొన్ని దశాబ్దాలుగా భారత్తో వైరం పెట్టుకుంటూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ 3 దేశాలకు బుద్ధి చెప్పేందుకు భారత్ అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే బంగ్లాదేశ్, చైనా, పాకిస్తాన్ దేశాలకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. భూమార్గం ద్వారా బంగ్లాదేశ్ నుంచి భారత్లోకి దిగుమతి అయ్యే వస్త్రాలను ఆంక్షలు విధించే నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకోవడంతో దేశీయ వస్త్ర పరిశ్రమకు రూ. వెయ్యి 1000 కోట్ల నుంచి రూ. 2 వేల కోట్ల మేర కొత్త అవకాశాలను తెచ్చిపెట్టే అవకాశం ఉందని భారత్ టెక్స్టైల్స్ పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ఈ నిర్ణయం కారణంగా దేశీయ, ఇంటర్నేషనల్ బ్రాండ్ దుస్తుల సప్లై చైన్ దెబ్బతినే అవకాశాలు ఉన్నాయనే ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. దీనివల్ల చలికాలంలో టీ-షర్ట్లు, డెనిమ్స్ దుస్తుల ధరలు 2-3 శాతం పెరిగే అవకాశం ఉందని సమాచారం. దీనికి సంబంధించి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్టీ) నోటిఫికేషన్ విడుదల చేసింది. బంగ్లాదేశ్ నుంచి భూ సరిహద్దుల ద్వారా దుస్తులు, ఇతర ఉత్పత్తుల దిగుమతులను భారత్ నిషేధించింది. అయితే కోల్కతా, నవ షేవా పోర్టుల ద్వారా సరుకు రవాణాకు అనుమతి ఉంది. భారత్లోకి వచ్చే వస్తువులపై దిగుమతి సుంకం లేని కారణంగా బంగ్లాదేశ్ నుంచి పన్ను లేకుండానే దిగుమతి అయ్యే వస్త్రాలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కారణంగా దేశీయంగా టెక్స్టైల్స్ పరిశ్రమను ప్రోత్సహించి.. విదేశీ దుస్తులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. అదే సమయంలో చైనా నుంచి రహస్యంగా బంగ్లాదేశ్ మీదుగా భారత్లోకి మళ్లించబడుతున్న వస్తువులను కూడా అరికట్టవచ్చని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. అయితే చైనా నుంచి భారత్లోకి నేరుగా రవాణా చేస్తే ప్రస్తుతం 20 శాతం దిగుమతి సుంకం విధిస్తున్నారు. భారత్ నుంచి ఎగుమతి అయ్యే నూలుపై ఏప్రిల్ నెలలోనే బంగ్లాదేశ్ పరిమితులు విధించిందని.. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ టెక్స్టైల్ ఇండస్ట్రీ (సీఐటీఐ) ఛైర్మన్ రాకేష్ మెహ్రా తెలిపారు. ఇది సాంప్రదాయకంగా భారత్ మొత్తం నూలు ఎగుమతిలో దాదాపు 45 శాతం ఉంటుంది. బంగ్లాదేశ్ ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయానికి వ్యూహాత్మకంగా భారత్ తీసుకున్న బలమైన ప్రతిస్పందనగా కనిపిస్తోందని రాకేష్ మెహ్రా వెల్లడించారు. ఈ నిర్ణయం బంగ్లాదేశ్ దుస్తుల దిగుమతి వ్యయాన్ని పెంచుతుందని.. దీని వల్ల దేశీయ రెడీమేడ్ గార్మెంట్ ఉత్పత్తిదారులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని తెలిపారు. భారత్ నుంచి నూలు ఎగుమతి చేసేవారు తమ సరఫరాను దేశీయ మార్కెట్కు మళ్లించడానికి వీలు కలుగుతుందని.. తద్వారా డిమాండ్ గ్యాప్ను పూరించవచ్చని పేర్కొన్నారు. క్లాతింగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఎంఏఐ) అధ్యక్షుడు సంతోష్ కటారియా.. తక్కువ ధర కలిగిన బట్టలు భారతీయ రిటైల్ మార్కెట్లోకి అడ్డగోలుగా ప్రవేశిస్తున్నాయనే పరిశ్రమ దీర్ఘకాలిక ఆందోళనను ఈ చర్య పరిష్కరిస్తుందని.. ఇది దేశీయ తయారీదారులపై ముఖ్యంగా ఎంఎస్ఎంఈలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.

# మహానాడుకు జూనియర్...

కడప, మే 20, పెన్ పవర్: తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు సమయం ఆసన్నం అవుతోంది. ఈనెల 27 నుంచి మూడు రోజులపాటు మహానాడు కడపలో జరగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయి. ఇప్పటికే పార్టీ ముఖ్య నేతలకు బాధ్యతలు అప్పగించారు. ప్రధానంగా కమిటీలు ఏర్పాటు చేశారు. భారీ విజయంతో అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి మహానాడు ఇది. అందుకే ఘనంగా నిర్వహించాలని ప్లాన్ చేశారు. అయితే ఈసారి చేసే రాజకీయ తీర్మానాలు కీలకంగా మారనున్నాయి. మరో నాలుగు దశాబ్దాల పాటు పార్టీ మనుగడ సాధించేలా కీలక నిర్ణయాలు తీసుకొనున్నారు. ముఖ్యంగా నందమూరి కుటుంబ సభ్యులను మహానాడులో భాగస్వామ్యం చేయనున్నారు. ఈసారి మహానాడుకు జూనియర్ ఎన్టీఆర్ ను పిలవాలని నిర్ణయం పార్టీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. తెలుగుదేశం పార్టీకి మహానాడు పండుగ లాంటిది. ఆ పార్టీ ఆవిర్భావము నుంచి నందమూరి తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా మహానాడు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఎన్టీఆర్ మరణానంతరం కూడా ఆయన జయంతి నాడు మహానాడు ను నిర్వహిస్తూ వచ్చారు. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కడప జిల్లాలో మహానాడు ను నిర్వహించాలని నిర్ణయం తీసుకోనున్నారు. అయితే ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు కడప జిల్లాలో మహానాడు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కూడా మహానాడు నిర్వహించాలని టిడిపి హై కమాండ్ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు కడపలో మహానాడు కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు, పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖ్య నేతలు హాజరు కానున్నారు. మరోవైపు నందమూరి హీరోలను భాగస్వాములను చేయాలని టిడిపి హై కమాండ్ భావిస్తోంది. అందులో భాగంగా చాలా కాలంగా పార్టీ వ్యవహారాలకు, కుటుంబ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న జూనియర్ ఎన్టీఆర్ ను మహానాడుకు ఆహ్వానించాలని నిర్ణయించినట్లు సమాచారం. అందుకు సంబంధించి నందమూరి బాలయ్య చొరవ తీసుకున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 2009 ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం జూనియర్ ఎన్టీఆర్ ప్రచారం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర చేపట్టారు. అటు తరువాత పార్టీ కార్యక్రమాలతో పాటు మహానాడులోనూ పాల్గొన్నారు. 2014లో ఏపీలో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. అటు తరువాత క్రమేపి పార్టీతో పాటు కుటుంబ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పూర్తిగా సినిమాలకే పరిమితం అయ్యారు. అయితే 2024 ఎన్నికలకు ముందు జూనియర్ ఎన్టీఆర్ పేరు తరచూ పార్టీలో వినిపించేది. జూనియర్ ఎన్టీఆర్ సేవలను వినియోగించుకోవాలని కేడర్ కోరేది. అయితే జూనియర్ ఎన్టీఆర్ పార్టీతో పాటు నందమూరి కుటుంబ సభ్యులకు దూరంగా ఉండేవారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని కొందరు ముఖ్య నేతలు జూనియర్ ఎన్టీఆర్ తో సహితంగా ఉండడం%ొ% వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలపై టిడిపి అంచనాలకు తగ్గట్టు జూనియర్ ఎన్టీఆర్ స్పందించకపోవడం టిడిపి శ్రేణుల్లో ఒక రకమైన ఆగ్రహానికి కారణమయ్యారు. అయితే 2024 ఎన్నికల్లో టిడిపి గెలిచిన తర్వాత చంద్రబాబుతో పాటు లోకేష్ కు జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. అటు తరువాత జూనియర్ ఎన్టీఆర్ నటించిన ఆర్ఆర్ఆర్ చిత్రానికి ఆస్కార్ అవార్డు లభించడంపై జూనియర్ ఎన్టీఆర్ను అందరూ అభినందించారు. ఒక రకమైన సానుకూల వాతావరణం ఏర్పడిన ప్రస్తుత పరిస్థితుల్లో జూనియర్ ఎన్టీఆర్ మహానాడుకు పిలిస్తే బాగుంటుందన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. అయితే పూర్తిగా సినిమాలపైనే ఫోకస్ పెట్టారు జూనియర్ ఎన్టీఆర్. మరి టిడిపి నుంచి ఆహ్వానం వెళ్తే ఎలా స్పందిస్తారో చూడాలి.




# వంద రోజులుగా జైల్లోనే వంశీమోహన్
# రాజకీయాలకు గుడ్ బై

విజయవాడ, మే 20, పెన్ పవర్: మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ఇప్పట్లో జైలు నుంచి బయటపడే అవకాశం కనిపించడం లేదు. ఆయనపై వరుస పెట్టి కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఒక కేసులో బెయిల్ లభిస్తే.. మరో కేసు నమోదు చేస్తున్నారు. దీంతో వల్లభనేని వంశీ మోహన్ రిమాండ్ ఖైదీగానే ఉండిపోవాల్సి వస్తోంది. మరోవైపు ఆయన ఆరోగ్యం క్షీణిస్తోంది. శ్వాస తీసుకోవడానికి కూడా ఆయన ఇబ్బంది పడుతున్నారు. అందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వల్లభనేని వంశీ మోహన్ పరిస్థితిని తలచుకొని ఆయన అభిమానులు బాధపడుతున్నారు. అదే సమయంలో వల్లభనేని వంశీ మోహన్ రాజకీయంగా తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిణామాలను తలచుకొని ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా రాజకీయాల విషయంలో కీలక నిర్ణయానికి వచ్చారు. బెయిల్ లభించిన వెంటనే ఆయన ఓ ప్రకటన చేయడానికి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ఆ కామెంట్స్ పై పశ్చాత్తాపం.. గన్నవరం నియోజకవర్గం నుంచి వరుసగా రెండుసార్లు టిడిపి అభ్యర్థిగా గెలిచారు వల్లభనేని వంశీ మోహన్. 2014లో తొలిసారిగా గన్నవరం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2019లో రెండోసారి ఆయనకే ఛాన్స్ ఇచ్చారు చంద్రబాబు. జగన్ ప్రభంజనంలో సైతం వల్లభనేని వంశీ మోహన్ టిడిపి అభ్యర్థిగా గెలిచారు. అయితే గెలిచిన కొద్ది రోజులకే ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. చంద్రబాబుతో పాటు లోకేష్ పై నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేసేవారు. ఆ వ్యాఖ్యల వెనుక జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహం ఉందన్నది బహిరంగ రహస్యం. అయితే ఇప్పుడు దానికి మూల్యం చెల్లించుకుంటున్నారు వల్లభనేని వంశీ మోహన్. సుమారుగా 100 రోజులపాటు జైల్లో ఉండి అనారోగ్యానికి గురయ్యారు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆశించిన స్థాయిలో న్యాయ సాయం అందడం లేదని ఆవేదనతో ఉన్నట్లు సమాచారం. పార్టీ కోసం తన వ్యక్తిగతంగా దెబ్బతిన్నానని.. నాడు తాను ఆ వ్యాఖ్యలు చేసి ఉండకూడదని ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నట్లు తెలుస్తోంది. గన్నవరం టిడిపి కార్యాలయం పై దాడి, అక్కడ పనిచేస్తున్న సత్య వర్ధన్ అనే వ్యక్తి కిడ్నాప్ వంటి కేసులు నమోదు చేశారు ఏపీ పోలీసులు. ఫిబ్రవరి 13న హైదరాబాదులో వల్లభనేని వంశీ మోహన్ ను అరెస్టు చేశారు. అప్పటినుంచి కేసు మీద కేసులు పెడుతూనే ఉన్నారు. మొత్తం ఆరు కేసులు పెట్టారు. అందులో ఐదు కేసుల్లో బెయిల్ లభించింది. అయితే ఇంతలో నకిలీ ఇళ్లపట్టాలకు సంబంధించి కేసు నమోదు చేశారు. దీంతో ఆయన రిమాండ్ మరో రెండు వారాలపాటు పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది. అయితే వల్లభనేని వంశీ మోహన్ విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆశించిన స్థాయిలో సాయం అందడం లేదు. దీంతో ఆయన తీవ్ర మనస్తాపంతో ఉన్నట్లు తెలుస్తోంది. లాయర్లతో వంశీ మోహన్ భార్య స్వయంగా మాట్లాడుతూ సమన్వయం చేసుకుంటున్నారు. పార్టీ కోసం ఇంత చేస్తే.. అధినేత జగన్మోహన్ రెడ్డి పట్టించుకోకపోవడంపై వల్లభనేని వంశీ మోహన్ ఆవేదనతో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు గన్నవరం విషయంలో జగన్మోహన్ రెడ్డి ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలను దుట్టా రామచంద్ర రావు కుమార్తెకు అప్పగిస్తారని తెలుస్తోంది. ఈ నిర్ణయంతో వల్లభనేని వంశీ మోహన్ లో మరింత మనస్తాపం పెరిగినట్లు సమాచారం. తనకు మాట మాత్రం చెప్పకుండా నియోజకవర్గ బాధ్యతలు వేరొకరికి ఎలా అప్పగిస్తారని లోలోపల బాధపడుతున్నట్లు తెలుస్తోంది. అందుకే బెయిల్ పై విడుదలైన వెంటనే ఒక ప్రకటన జారీ చేయాలని వంశీ నిర్ణయించుకున్నట్లు సమాచారం. రెండుసార్లు తెలుగుదేశం పార్టీ గుర్తుపై గెలిచారు వల్లభనేని వంశీ మోహన్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి తన ప్రభావాన్ని కోల్పోయారు. తన ఈ పరిస్థితికి జగన్మోహన్ రెడ్డి తీరు కారణమని వల్లభనేని వంశీ మోహన్ ఆరోపించే అవకాశం కనిపిస్తోంది. మొత్తానికైతే వల్లభనేని వంశీ మోహన్ లో రియలైజేషన్ కనిపిస్తోంది. తీవ్ర నిర్ణయం దిశగా ఆయన ఆలోచన చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.



# చాట్ జీపీటీ, ఏఐని ఓన్ చేసుకుంటున్న బాబు

విజయవాడ, మే 20,పెన్ పవర్: చంద్రబాబు. ఈ మాట వింటే గుర్తుకొచ్చే పేరు టెక్నాలజీ. దేశ ప్రధాని నరేంద్ర మోడీ లాంటి నేత చంద్రబాబు టెక్నాలజీకి జై కొట్టారు. అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రధాని.. తన స్నేహితుడు చంద్రబాబు టెక్నాలజీకి ఆద్యుడు అని కొనియాడారు. గుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబును చూసి చాలా నేర్చుకున్నానని చెప్పుకొచ్చారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మించిన ఘనత ఆయనదే. దీనిని ఆయన ప్రత్యర్థులు సైతం ఒప్పుకుంటారు. అయితే చంద్రబాబు తనకున్న ఈ బ్రాండ్ ను అన్ని సందర్భాల్లో వాడుకోగలరు. 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అని చెబుతున్నారు. డ్రోన్స్ రంగానికి ప్రాధాన్యమిస్తున్నారు. ఇదంతా చంద్రబాబు ముందు చూపుతోనే చేస్తున్నారు. తాజాగా విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు ఏపీ సీఎం చంద్రబాబు. అక్కడ కూడా టెక్నాలజీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. విజయవాడలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో టెక్ ఏఐ కాంక్లేవ్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏ పనైనా సులువుగా చేసుకునే పరిస్థితి వచ్చిందని చెప్పుకొచ్చారు. గతంలో ఎక్కడ చూసినా రహదారులు గుంతలతో కనిపించేవారు. కానీ ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో రోడ్లను చక్కగా నిర్మించినట్లు చెప్పారు. మరోవైపు జాతీయ రహదారుల విస్తరణ విషయాన్ని కూడా ప్రస్తావించారు. సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి.. పేదరికం లేని సమాజమే లక్ష్యం అని తేల్చి చెప్పారు చంద్రబాబు. రైతు అనుబంధ రంగాల సేవలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కూడా చెప్పారు. అయితే చంద్రబాబు తన ప్రసంగంలో చివరి మాటగా టెక్నాలజీని ప్రస్తావించారు. ఏ సమావేశం అయినా తాను టెక్నాలజీ గురించి మాట్లాడకుండా ఉండలేనని కూడా చెప్పుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందన్నారు. దానిని సద్వినియోగం చేసుకోవడంలో భారతదేశ ముందు ఉండడం ఆనందంగా ఉందన్నారు. అందులోనూ తెలుగు ప్రజలు టెక్నాలజీని విరివిగా వాడుకుంటున్నారని చెప్పారు. సాంకేతిక యుగంలో సమర్థత పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో ప్రపంచంలోనే భారతీయులు ముందున్నారని చెప్పారు. అందులో తెలుగు ప్రజలు అధికంగా టెక్నాలజీని వాడుకొని అభివృద్ధి చెందుతున్న విషయాన్ని ప్రస్తావించారు. తద్వారా టెక్నాలజీకి తాను ఎంత ప్రాధాన్యం ఇచ్చానో.. తద్వారా ఎంత అభివృద్ధి జరిగిందో వివరించే ప్రయత్నం చేశారు. మొత్తానికి ఏ సమావేశం అయినా.. తన టెక్నాలజీకి కొంత భాగం చంద్రబాబు కేటాయించడం పరిపాటిగా మారింది.

# గ్రీవెన్స్ సెల్ లోనే లంచం... ఆత్మహత్యాయత్నం

గుంటూరు, మే 20, పెన్ పవర్: ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది. వారంలో ఒకసారి ఇక్కడకు వచ్చి తమ సమస్యలను చెప్పుకుంటున్నారు. ఇలా వస్తున్న ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదనతో ప్రమాదకరమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. మరికొందరు అధికారులే షాక్ తినేలా ప్రవర్తిస్తున్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం కలెక్టరేట్‌కు ఓ యువతి వచ్చింది. తన భూమి కబ్జా అయిందని చెప్పింది. భువనేశ్వరి అనే యువతి తన సమస్యను వివరించే అర్జీతోపాటు తన చెవిదుద్దులను కూడా అధికారుల ముందు పెట్టింది. దీంతో అధికారులు షాక్ తిన్నారు. తన భూమి కబ్జాకు గురి అయిందని వాపోయారు. తన భూమి వివాదం కోర్టులో ఉండగానే కొందరు వ్యక్తులు వచ్చి కబ్జా చేశారని. అక్కడ ఇల్లు నిర్మిస్తున్నారని తెలిపింది. భూ వివాదంపై స్థానిక నాయకత్వాన్ని అధికారులను కలిసినా ఎవరూ న్యాయం చేయడం లేదని ఆ యువతి బోరుమన్నారు. డబ్బులు ఉన్న వారికే న్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అందుకే ఉన్నతాధికారులైనా న్యాయం చేస్తారనే తన చెవి దుద్దులను తీసి ఇచ్చినట్టు చెబుతున్నారు. తనకు ఎవరి అండా లేదని అన్నారు. తాతయ్య తానే ఉంటున్నామని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. గుంటూరు జిల్లాలో కూడా కలెక్టరేట్ వద్ద మహిళ సూసైడ్ అటెంప్ట్ చేశారు. తన సమస్యలు చెప్పుకోవడానికి ఈ ఉదయం కలెక్టరేట్‌కు వెళ్లారు. తన స్థలం కబ్జాకు గురి అయిందని చాలా రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. అయినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఆమె ఆరోపించారు. అందుకే ఇవాళ కలెక్టరేట్‌కు వచ్చిన ఆమె తన తెచ్చుకున్న పురుగుల మందు తాగేశారు. పురుగుల మందు తాగేసిన మహిళ తన భూమి కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులకు ఈ విషయం చెప్పేసి అక్కడే కూర్చుండిపోయారు. వెంటనే అధికారులు స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. స్పాట్‌కు వచ్చిన పోలీసులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. తాను అక్కడి నుంచి కదలబోనంటూ భీష్మించించారు. తన భూమిని కబ్జా చేసిన వాళ్ళపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మొత్తానికి ఆమెను అధికారులు ఒప్పించి అక్కడి నుంచి ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో అక్కడ కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది.

# చిత్తూరు, విజయనగరం జిల్లాలకు కుంకీ ఏనుగులు

తిరుపతి, మే 20, పెన్ పవర్: ఆంధ్రప్రదేశ్‌కు కుంకీ ఏనుగులు ఎంట్రీ ఇవ్వబోతున్నాయి.. రాష్ట్రంలో పంట పొలాలను నాశనం చేస్తున్న ఏనుగుల బెడద నుంచి రక్షించేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఏనుగుల్ని అదుపు చేయడానికి కర్ణాటక ప్రభుత్వం సహకారంతో ఆరు కుంకీ ఏనుగులు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయి. ఈ మేరకు కర్ణాటక అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే క్లారిటీ ఇచ్చారు. ఈ నెల 21న బెంగళూరులోని విధానసౌధలో ఏనుగులను అప్పగించే కార్యక్రమం జరుగుతుందన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కర్ణాటక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ రాష్ట్రాలతో స్నేహంగా ఉంటోంది అని మంత్రి ఈశ్వర్ ఖండ్రే అన్నారు. గతేడాది ఆగస్టు 8న పవన్ కళ్యాణ్ కుంకీ ఏనుగులు కావాలని కోరారని గుర్తు చేశారు. సెప్టెంబర్ 27న విజయవాడలో జరిగిన చర్చల్లో ఏనుగులను ఇచ్చేందుకు అంగీకరించారని.. ఇప్పుడు వాటిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మైసూరు దసరా ఉత్సవాల్లో పాల్గొనే ఏనుగులను మాత్రం ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వడం లేదన్నారు. ఏపీ నుంచి ఏనుగులు కర్ణాటకలోకి రాకుండా అక్కడి ప్రభుత్వమే చర్యలు తీసుకుంటోంది అన్నారు. ఆంధ్రప్రదేశ్ (ఏపీ), కర్ణాటక ప్రభుత్వాలు కుంకీ ఏనుగుల విషయంలో ఒక ఒప్పందం చేసుకున్నాయి. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే సమక్షంలో ఇరు రాష్ట్రాల అటవీ శాఖ అధికారులు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. కర్ణాటక నుంచి 8 ఏనుగులను ఏపీకి పంపడానికి ఈ ఒప్పందం కుదిరింది. చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో ఏనుగుల వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించడానికి ఈ చర్య తీసుకున్నారు. ఈ సమస్యపై పవన్ కళ్యాణ్ ఇటీవల బెంగళూరు వెళ్లి కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో చర్చించారు. కుంకీ ఏనుగులను పంపమని ఆయన కోరగా, వారు వెంటనే అంగీకరించారు. ఈ మేరకు ఇరు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగింది. చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో ఏనుగుల సంచారం వల్ల వస్తున్న సమస్యలను పరిష్కరించడానికి కుంకీ ఏనుగులను తెస్తున్నామన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. కర్ణాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో మాట్లాడిన వెంటనే ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ప్రస్తుతం అటవీ శాఖ దగ్గర ఉన్న ఏనుగులు వయసు పైబడటంతో ఇబ్బందులు వస్తున్నాయని.. అందుకే అదనంగా కొన్ని కుంకీ ఏనుగులను పంపమని కర్ణాటకను కోరామన్నారు. వీటి ద్వారా ఏపీలోని చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో ఏనుగుల దాడుల సమస్యను అరికట్టవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రూమర్స్ కు గులాబీ చెక్

హైదరాబాద్, మే 20,పెన్ పవర్: గులాబీ పార్టీలో జరుగుతున్న పరిణామాలు రాజకీయంగా ఆసక్తి రేపుతున్నాయి. 2023లో పార్టీ ఓటమి పాలై అధికారం కోల్పోయాక పరిస్థితుల్లో క్రమంగా మార్పు వస్తుందన్న టాక్ విన్పిస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ దాదాపు ఫామ్ హౌస్ కే పరిమితం కావడంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో అన్నీ తానై నడిపిస్తున్నారు కేటీఆర్. ఇదే సమయంలో కేసీఆర్ కుటుంబ సభ్యులైన మాజీ మంత్రి హరీష్ రావు..పార్టీలో పరిమితమైన పాత్ర పోషిస్తున్నారన్న చర్చ గులాబీ వర్గాల్లో నడుస్తోంది. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీగా ఏ కార్యక్రమం నిర్వహించినా వాటన్నింటిలోనూ కేటీఆరే కనిపిస్తున్నారు. దీంతో హరీష్ రావు సాధ్యమైనంత వరకు తన నియోజకవర్గం సిద్దిపేటకు మాత్రమే పరిమితం అవుతున్నారట. దీంతో తనకు పార్టీలో తగిన ప్రాధాన్యం దక్కడంలేదని హరీష్ రావు అలకబూనారని, అందుకే పార్టీ కార్యక్రమాలకు అంటీ ముట్టనట్లు ఉంటున్నారనే ప్రచారం పార్టీ నేతల్లో జరుగుతోంది. అంతే కాకుండా కేటీఆర్ కు హరీష్ రావుకు మధ్య అంతరం పెరిగిందని, కేసీఆర్ కుటుంబంలో విభేదాలు చెలరేగాయన్న టాక్ సైతం పొలిటికల్ సర్కిల్స్ లో వినిపించిందిఈ క్రమంలోనే హరీశ్ రావు బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నారని, కొత్త రాజకీయ పార్టీ పెడుతున్నారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. దీంతో మా పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని హరీశ్ రావు మీడియా ముందుకు వచ్చి వివరణ ఇచ్చారు. ఈ క్రమంలో పార్టీ పగ్గాలు కేటీఆర్ కు అప్పగిస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకుంటే దానిని కట్టుబడి ఉంటానని హరీశ్ స్వయంగా ప్రకటించి ఊహాగానాలకు తెరదించే ప్రయత్నం చేశారు . అయినా ఎక్కడో తేడా కొడుతోందన్న చర్చ పార్టీ వర్గాల్లో సాగిందట. పైకి అలా చెబుతున్నారే కానీ..లోపల ఏదో జరుగుతోందన్న అనుమానాన్ని కొందరు నేతలు వ్యక్తం చేస్తున్నారట.దీంతో ఇక లాభం లేదనుకొని స్వయంగా కేటీఆర్ రంగంలోకి దిగారట. పార్టీలో జరుగుతున్న రూమర్స్ కు చెక్ పెట్టాలంటే బావ హరీష్ రావును కలవడమే మంచిదని ఆయన భావించినట్లు నేతలు చెబుతున్నారు. ఈ క్రమంలోనే హరీశ్ రావు నివాసానికి కేటీఆర్ వెళ్లి కలిశారని అంతా అనుకుంటున్నారు. హరీశ్ రావుతో దాదాపు రెండు గంటల పాటు సమావేశమైన కేటీఆర్..ఆయనతో ఏకాంతంగా సుమారు 45 నిమిషాల పాటు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సుధీర్ఘ భేటీలో రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, బీఆర్ఎస్ లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్తు కార్యాచరణ వంటి అంశాలపై సుధీర్ఘంగా చర్చించినట్లు గులాబీవర్గాల్లో చర్చ జరుగుతోంకొన్ని రోజులుగా జరుగుతున్న రూమర్స్ కు చెక్ పెట్టేందుకే కేటీఆర్..హరీష్ రావు ఇంటికి వెళ్లి కలిశారన్న టాక్ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది. ఈభేటీ ద్వారా తమ మధ్య ఏ మాత్రం విభేదాలు లేవని, అంతా కలసికట్టుగానే ఉన్నామని, ఇకపై పార్టీ భవిష్యత్తు కోసం పనిచేస్తామని క్యాడర్ కు సందేశం ఇచ్చారని అంటున్నారు. మళ్లీ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఇలాగే కలిసి పనిచేస్తామని చెప్పకనే చెప్పారని, ఈ పరిణామంతో బీఆర్ఎస్ లో ఎలాంటి విభేదాలు లేవని, మరీ ముఖ్యంగా హరీష్ రావు ఏమాత్రం అసంతృప్తితో లేరని, కేటీఆర్ తో సఖ్యతగానే ఉన్నారనే మెస్సేజ్ వెళ్లిందని భావిస్తున్నారట.ఇదే సమయంలో ఎమ్మెల్సీ కవిత సైతం కాస్త సైలెంట్ అయిపోతారన్న టాక్ పార్టీ వర్గాల్లో నడుస్తోంది. కొద్దిరోజుల క్రితం గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై విమర్శలు గుప్పించి కేసీఆర్ ను, పార్టీని ఇరకాటంలో పడేశారన్న విమర్శలను ఎదుర్కొన్న కవిత..ప్రస్తుతం అమెరికా పర్యటనకు వెళ్లారు. యూఎస్ నుంచి వచ్చిన తర్వాత దూకుడుగా వ్యవహరించవద్దని, పార్టీ లైన్ లో కేటీఆర్, హరీష్ లతో కలిసి పనిచేయాలని ఆమెకు కేసీఆర్ ఆదేశించినట్లు తెలుస్తోంది.మొత్తానికి హరీశ్ ఇంటికి కేటీఆర్ స్వయంగా వెళ్లి కలవడంతో పార్టీలో విన్పిస్తున్న గుసగుసలకు చెక్ పెట్టినట్లు అయిందన్న చర్చ నడుస్తోంది. ఈ భేటీతో ఇక పార్టీలో నెలకొన్న అనుమానాలకు, ఆందోళనలకు తెరపడినట్టేనని, ఇకనుంచి మరింత ఉత్సాహంతో పార్టీ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేయాలని కేటీఆర్ డిసైడ్ అయినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## బెంగళూరు బ్యాడ్‌లక్.. RCB, సన్ రైజర్స్ మ్యాచ్‌కు వేదిక మార్చిన బీసీసీఐ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో మరో మ్యాచ్ రద్దు కాకుండా బీసీసీఐ జాగ్రత్తలు తీసుకుంది. ఇందులో భాగంగా శుక్రవారం (మే 23) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్ రైజర్స్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ ను బీసీసీఐ బెంగళూరు నుంచి లక్నోకి మార్చింది. బెంగళూరులోని ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా వేదిక మార్చాల్సి వచ్చింది. "రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరగాల్సిన ఐపీఎల్ మ్యాచ్ బెంగళూరులో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో లక్నోలోని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంకు మార్చారు" అని బీసీసీఐ మంగళవారం తమ అధికారిక ప్రకటనలో తెలిపింది.

బెంగళూరులో ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ కారణంగా నగరంలోని వివిధ ప్రాంతాలు జలమయమయ్యాయి. భారత వాతావరణ శాఖ ప్రకారం.. బెంగళూరులో రాబోయే ఐదు రోజులు వర్షాలు కురుస్తాయని అంచనా వేయబడింది. ఐపీఎల్ రీ స్టార్ట్ లో భాగంగా జరిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్ కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. భారీ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడలేదు. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ ఇచ్చారు. ఈ సీజన్ లో ఆర్సీబీ ఇప్పటికే ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించగా.. సన్ రైజర్స్ ప్లే ఆఫ్స్ నుంచి అధికారికంగా నిష్క్రమించింది. ఈ మ్యాచ్ సన్ రైజర్స్ కు నామమాత్రం అయినప్పటికీ ఆర్సీబీ సీరియస్ గా తీసుకుంటుంది. టాప్ 2 లో వారు స్థానం సంపాదించాలంటే ఈ మ్యాచ్ లో విజయం చాలా కీలకం. ఈ మ్యాచ్ తో పాటు బీసీసీఐ ప్లే ఆఫ్స్ కు వేదికలు ఖరారు చేసింది. ఇందులో భాగంగా క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్ మ్యాచ్ లు పంజాబ్ లోని ముల్లన్పూర్ లో జరుగుతాయి. క్వాలిఫయర్ 2,ఫైనల్ కు అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతాయి. క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్ మ్యాచ్ లు వరుసగా మే 29, మే 30 న జరుగుతాయి. జూన్ 1 న క్వాలిఫయర్ 2, జూన్ 3 న ఫైనల్ మ్యాచ్ లు జరగనున్నాయి.

## బుమ్రాకు నో ఛాన్స్.. గిల్, పంత్‌పై సెలక్టర్లు అసంతృప్తి.. టీమిండియా టెస్ట్ కెప్టెన్ అతడేనా..




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా టెస్ట్ కెప్టెన్ ఎవరనే విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఇంగ్లాండ్ టూర్ లో భాగంగా జూన్ 20 నుంచి భారత్ 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ కు త్వరలో స్క్వాడ్ ను ప్రకటించనున్నారు. రోహిత్ శర్మ అనూహ్యంగా టెస్ట్ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో హిట్ మ్యాన్ స్థానంలో ఎవరిని కెప్టెన్ గా ఎంపిక చేయాలో సెలక్టర్లకు పెద్ద తలనొప్పిగా మారింది. వాస్తవానికి భారత జట్టుకు వైస్ కెప్టెన్ గా ఉంటున్న జస్ప్రీత్ బుమ్రాను కెప్టెన్ గా చేయాల్సింది. కానీ బుమ్రా ఫిట్ నెస్ సమస్యలు కారణంగా అన్ని టెస్ట్ మ్యాచ్ లకు అందుబాటులో ఉండడం లేదు. బుమ్రా సైతం టెస్ట్ కెప్టెన్సీ ఆఫర్ ను తిరస్కరించినట్టు సమాచారం. ఫిట్‌నెస్ సమస్యల కారణంగా పూర్తి సిరీస్‌లకు అతను అందుబాటులో ఉండటం సందేహాస్పదం కావడమే ఇందుకు కారణం అవుతోంది. తనను ఫుల్ టైమ్ కెప్టెన్‌గా పరిగణించకపోవడానికి కూడా ఇదే అడ్డంకిగా మారుతోంది. హిట్‌మ్యాన్ వారసుడిగా శుభ్‌మన్ గిల్ టెస్టు ఫార్మాట్‌లో కొత్త కెప్టెన్‌గా.. వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్‌కు వైస్ కెప్టెన్సీ అప్పగించాలని నిన్నటివరకు వార్తలు వచ్చాయి. అయితే తాజా సమాచార ప్రకారం వీరిద్దరికి టెస్ట్ కెప్టెన్సీ అప్పగించడానికి సెలక్టర్లు సిద్ధంగా లేనట్టు వార్తలు వస్తున్నాయి.

ఇటీవలే గిల్, పంత్ తో సెలక్టర్లు అనధికారిక చర్చలు జరిపారు. గిల్ విదేశాల్లో రికార్డ్ దారుణంగా ఉంది. కేవలం 25 యావరేజ్ తోనే పరుగులు చేశాడు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో గిల్ కనీసం ప్లేయింగ్ 11 లో చోటు దక్కించుకోలేకపోయాడు. దీంతో గిల్ పై సెలక్టర్లు అంతగా ఆసక్తి చూపనట్టు సమాచారం. ఇక రిషబ్ పంత్ ప్రస్తుతం పేలవ ఫామ్ లో ఉన్నాడు. ఈ వికెట్ కీపర్ బ్యాటర్ బోర్డర్ గవశక్ర ట్రోఫీలో ఫ్లాప్ షో చేయగా.. ప్రస్తుతం ఐపీఎల్ లో ఘోరంగా విఫలమవుతున్నాడు. దీంతో పంత్, గిల్ ను కాకుండా అనుభవజ్ఞుడు కేఎల్ రాహుల్ ను టీమిండియా టెస్ట్ కెప్టెన్ గా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. జూన్ 20 నుంచి ఇంగ్లాండ్, భారత్ జట్ల మధ్య 5 టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ జరుగుతుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ 2025-27 సైకిల్ లో టీమిండియాకు ఇదే తొలి సిరీస్. ఈ సారి ఇండియా ఎక్కువగా యంగ్ ప్లేయర్లతోనే బరిలోకి దిగబోతుంది. ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ కు ముందు ఇంగ్లాండ్ లయన్స్ తో యంగ్ ఇండియా రెండు ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ల సిరీస్ ఆడుతుంది. హెడ్డింగ్లేలో జూన్ 20 న తొలి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. సిరీస్‌లోని మిగతా నాలుగు టెస్టులకు ఎడ్జ్‌బాస్టన్, లార్డ్స్, ఓల్డ్ ట్రాఫోర్డ్ ఓవల్ వేదికలు కానున్నాయి.

## పంజాబ్, గుజరాత్‌కు బంపర్ ఛాన్స్.. ఐపీఎల్ ప్లే ఆఫ్స్ వేదికలు ఇవే!





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఫైనల్ ప్లే ఆఫ్స్ వేదికలు ఖరారైనట్టు సమాచారం. ఇండియా, పాకిస్థాన్ ఉద్రిక్తల పరిస్థితుల నేపథ్యంలో ఐపీఎల్ 2025కు బ్రేక్ పడడంతో షెడ్యూల్ తో పాటు వేదికలు కూడా మార్చాల్సి వచ్చింది. ఐపీఎల్ రీ స్టార్ట్ తర్వాత లీగ్ లో మిగిలిన మ్యాచ్ లకు వేదికలు ప్రకటించిన బీసీసీఐ.. ప్లే ఆఫ్స్ ఎక్కడ జరుగుతాయనే విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే వస్తున్న సమాచార ప్రకారం ఐపీఎల్ ప్లే ఆఫ్స్ కు బీసీసీఐ వేదికలను బీసీసీఐ ఫిక్స్ చేసిందట. ఇందులో భాగంగా క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్ మ్యాచ్ లు పంజాబ్ లోని ముల్లన్పూర్ లో జరుగుతాయి. క్వాలిఫయర్ 2,ఫైనల్ అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతాయి. క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్ మ్యాచ్ లు వరుసగా మే 29, మే 30 న జరుగుతాయి. జూన్ 1 న క్వాలిఫయర్ 2, జూన్ 3 న ఫైనల్ మ్యాచ్ లు జరగనున్నాయి. ఈ వేదికలు పంజాబ్, గుజరాత్ జట్లకు అనుకూలంగా మారనుంది. ప్రస్తుత సీజన్ లో రెండు జట్లు ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించాయి. టైటిల్ గెలవటానికి సొంతగడ్డపై మ్యాచ్ లు ఆడనుండడం కలిసొచ్చే అంశం. షెడ్యూల్ ప్రకారం ఐపీఎల్ 2025 ఫైనల్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరగాల్సి ఉంది. కోల్‌కతాలోని ప్రతికూల వాతావరణం కారణంగా ఐపీఎల్ ఫైనల్ ను షిఫ్ట్ చేయనున్నారు. మే నెలాఖరులో కోల్‌కతాలో భారీ వర్ష సూచన ఉంది. ఈ కారణంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ఫైనల్‌కు ఆతిధ్యమివ్వబోతున్నట్టు సమాచారం. క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్ మ్యాచ్ లు హైదరాబాద్ లో జరగాల్సి ఉండగా.. ముల్లన్పూర్ కు షిఫ్ట్ చేయనున్నారు. ఈ సీజన్ లో మరో వారం రోజుల పాటు లీగ్ మ్యాచ్ లు జరగనున్నాయి.

# పువ్వు...నవ్వు కోసం పేరు మార్చుకున్న స్టార్!

స్టార్ హీరోల స్క్రీన్ నేమ్...వాస్తవ పేరుకు ఏ మాత్రం సంబంధం లేకుండా ఉంటుంది. స్క్రీన్ నేమ్స్ అన్నవి చిత్ర పరిశ్రమ సక్సస్ లు ఆధారంగా ఇస్తుంటుంది. సాధించిన విజయాలు, అవార్డులు, రివార్డు లు, ప్రేక్షకుల ఆధరణ ఇలా కొన్ని అంశాలు కీలక పాత్ర పోషిస్తుంటాయి. చిరంజీవి శివ శంకర వర ప్రసాద్ అంటే ఎవరైనా నమ్ముతారా? నమ్మడం కష్టం. ఆయన ఒరిజినల్ అదైనా? అంతా చిరంజీవినే పిలు స్తుం టారు.

అంతెందుకు ఆయన వాస్తవ పేరు ఇంట్లో కుటుంబ సభ్యులకు కూడా పూర్తి అవగాహన ఉండక పోచ్చు. చిరంజీవికి మెగాస్టార్ అనే బిరుదు ఇచ్చింది యండమూరి వీరేంద్రనాద్. చిరంజీవి సక్సస్ లు చూసి ఇండ స్ట్రీ పెద్దలు సహా యండమూరి చిరంజీవిని అలా అభివర్ణించడంతో మెగాస్టార్ గా మారారు. తాజాగా విశ్వ నటుడు కమల్ హాసన్ ఒరిజినల్ పేరు కూడా తెరపైకి వచ్చింది. కమల్ హాసన్ అసలు పేరు పార్ధ సారధి. నాలుగేళ్ల వయసులోనే ఆ పేరును మార్చి కమల్ హాసన్ అని పెట్టారు.

ఈ పేరు పెట్టింది కమల్ తండ్రి శ్రీనివాసన్. ఎందుకు మార్చారో తనకు తెలియదని కమల్ అంటున్నారు. పేరులో పువ్వు..నవ్వు ఉంటే బాగుంటుంది అన్న ఆలోచనతోనే అలా మార్చి ఉటారని కమల్ భావి స్తున్నారు. కమలం పువ్వు...హహ అనే నవ్వుతో అనే నవ్వులోనే నా పేరు ఉందన్నారు. అలా పార్ధసారధి కమల్ హాసన్ గా మారారు. ప్రస్తుతం కమల్ హాసన్ థగ్ లైఫ్ లో నటిస్తున్నారు.అన్ని పనులు పూర్తి చేసుకుని జూన్ లో ఈచిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. రిలీజ్ అయిన ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో సినిమాపై అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. అలాగే శంకర్ దర్శకత్వంలో ఇండియన్ 3 కూడా పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. థగ్ లైఫ్ అనంరం రిలీజ్ అవుతుంది.









On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com